01ATP18F_01ATP18F.qxd 18-11-2024 PM 10:53 Page 1



అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 19 నవంబర్ 2024 పేజీలు : 04

# భక్త కనకదాస జీవితం నేటి తరానికి ఆదర్శం : జిల్లా కలెక్టర్ చేతన్

**పుట్టపర్తి, నవంబర్ 18( ప్రభాతవార్త):**
మహాకవి, తత్వవేత్త, సంగీతకారుడు భక్త కనకదాస జీవితం నేటి తరానికి ఆదర్శమని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ తెలిపారు. సోమవారం పుట్టపర్తి గణేష్ సర్కిల్ లో ఉన్న సాయి ఆరామం ఫంక్షన్ హాలులో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కనకదాస జయంత్యుత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ పాల్గొని భక్త కనకదాస చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి నిర్మల జ్యోతి, రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, నాయకులు మల్లికార్జున, చెన్నప్ప రమేష్ జగదీష్, పలువురు బి.సి. హాస్టల్స్ వార్డెన్లు తదితరులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో మార్పు కోసం కృషి చేసిన మహనీయుడని అన్నారు. ముఖ్యంగా కుల వివక్షకు వ్యతిరేకంగా అప్పట్లోనే ప్రజలను చైతన్యవంతం చేసిన గొప్ప మానవతావాదిగా కనకదాసను కలెక్టర్ అభివర్ణించారు. కర్ణాటక రాష్ట్రంలో హావేరి జిల్లా, బాఢా గ్రామంలో బీరప్ప(బీర్ గౌడ )దంపతులకు కన కదాస జన్మించారని, అసలు పేరు తిమ్మప్ప నాయకుడన్నారు. ఆనాడే ఉన్నత చదువులు చదివి సమాజాన్ని అన్ని కోణాలలో సూక్ష్మపరిశీలన చేశారన్నారు. కన్నడ భాషలో ఆయన రచించిన కీర్తనలు అమిత ప్రాచుర్యాన్ని పొందాయని కలెక్టర్ తెలిపారు. కనకదాస సామాన్యులకు సైతం అర్థమయ్యే విధంగా రచనలు చేసి కృష్ణ భక్తుడయ్యాడని పేర్కొన్నారు. ఆయన సేవలను స్మరించుకుంటూ కనకదాస జయంతిని ప్రభుత్వం రాష్ట్రస్థాయి కార్యక్రమంగా నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. విద్య వల్లనే అభివృద్ధి సా ధ్యమవుతున్నందున ప్రతిఒక్కరూ విద్యావంతులు కావాల్సి న అవసరం ఉందన్నారు. అనంతరం పలువురు వక్తలు భక్త కనకదాస జీవిత విశేషాల పై ఉపన్యసించారు.

# రాష్ట్రంలో స్వర్ణయుగం మొదలైంది

- బిసిలు విద్యావంతులు కావాలి.. అన్ని రంగాల్లో ముందుండాలి
- రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత, జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత
- అనంతపురంలో వైభవంగా శ్రీభక్త కనకదాస రాష్ట్రస్థాయి జయంతోత్సవాలు





కనకదాసు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న మంత్రి, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ ఇతర ఉన్నతాధికారులు, మంత్రికి గొర్రెపిల్లను అందజేసి సన్మానిస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 18 ప్రభాతవార్త**
కమ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రంలో స్వర్ణయుగం మొదలైందని రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత, జౌలి శాఖ మంత్రి ఎస్.సవిత పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని గుత్తి రోడ్‌లో ఉన్న కెటిఆర్ కన్వెన్షన్ హాల్‌లో సోమవారం శ్రీభక్త కనకదాస రాష్ట్రస్థాయి జయంతోత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత, జౌలిశాఖ మంత్రి ఎస్.సవిత, అనంతపురం, హిందూపురం ఎంపిలు అంబికా లక్ష్మినారాయణ, బికె.పార్థసారధి, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినినేని సురేంద్రబాబు, కురుబ కార్పోరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, రాష్ట్ర బిసి వెల్ఫేర్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ పోలా భాస్కర్, రాష్ట్ర బిసి వెల్ఫేర్ సంచాలకులు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగాకనకదాసు చిత్రపటానికి మంత్రి ఎంపిలు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర బిసి వెల్ఫేర్ సెక్రెటరీ, రాష్ట్ర బిసి వెల్ఫేర్ సంచాలకులు, జిల్లా కలెక్టర్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంరదర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ.. శ్రీ భక్త కనకదాస రాష్ట్రస్థాయి జయంతోత్సవాలను విజయవంతం చేసిన కురుబకుల బాంధవులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం అధికారికంగా నిర్వహించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కి, మంత్రి నారాలోకేష్‌కి శిరస్సు వంచి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కురుబలను రాజకీయంగా, వ్యాపార, ఆర్థికంగా ముందుకు తీసుకువచ్చారని, బడుగు బలహీన వర్గాలకు ఎంతగానో ఆదుకున్నారన్నారు. ఆనాడు ఎన్టీఆర్ రామచంద్రయ్యకు మంత్రి పదవిని ఇచ్చారని గుర్తు చేశారు. బిసిలను చైతన్యవంతులు చేయాలని, రాష్ట్రంలో స్వర్ణయుగం మొదలైందని, రాష్ట్ర వ్యాప్తంగా క నకదాసు జయంతోత్సవాలు ప్రతి జిల్లా కేంద్రంలో చేయాలని 12.50 లక్షల నిధులు కేటాయించారన్నారు. అదే విధంగా కురుబ షిఫామ్ పట్టుకుని వ్యాపారాలు చేస్తున్నారని వారికి 50 లక్షల వరకు రుణాలు ప్రతి యూనిట్‌కి ఇవ్వడం జరుగుతోందన్నారు. బిసి బిడ్డలు విద్యా వేత్తలుగా, వ్యాపార వేత్తలుగా ఎదగాలని, వారికి స్థానిక ఎన్నికల్లో ప్రాధాన్యత కావాలని అడిగారని, ఎన్డీయే ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో ఖచ్చితంగా ప్రాధాన్యత కల్పిస్తామన్నారు.

**కనకదాసు కళ్యాణ మండపానికి రూ.20 లక్షల కేటాయిస్తాం.. అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ**

సామాన్య కుటుంబంలో జన్మించి కుల వివక్షతకు వ్యతిరేకంగా శ్రీభక్తకనకదాస పోరాడారని అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ పేర్కొన్నారు. సమాజంలో అందరూ సమానమని, అందరూ మంచి మిత్రులుగా మెలగాలన్నారు. సమాజానికి కనకదాసు మార్గోపదేశం చేశారన్నారు. కనకదాసు కళ్యాణ మండపం కోసం ఎ ంపి నిధుల నుంచి 20 లక్షలు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు.

**ఇచ్చిన హామీ మేరకు కనకదాసు జయంతిని అధికారికంగా నిర్వహించి ముఖ్యమంత్రి ధన్యవాదాలు : హిందూపురం ఎంపి బికె.పార్థసారథి**

ఎన్నికలకు ముందు భక్త కనకదాసు జయంతిని అధికారికంగా నిర్వహించాలని చంద్రబాబుని అడిగితే ఆనాడు ఆయన హామీ ఇచ్చారని, ఆ హామీని నెరవేరుస్తూ ఈ రోజు అధికారికంగా కనకదాసు జయంతి కార్యక్రమం నిర్వహించారని, ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ధన్యవాదాలు తెలియజేశారు.

**కురుబలకు రాజకీయ ప్రాధాన్యం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి : అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**

కర్ణాటక ప్రాంతంలో జన్మించిన భక్త కనకదాసు ఒక రాజ్యానికి సైనికుడిగా ఉండి కూడా అవన్నీ వదులుకొని, ఆధ్యాత్మిక బాటలో పయనించారన్నారు. కుల వ్యవస్థ, అసమానతలపై ప్రజల్లో చైతన్యం తెచ్చారన్నారు. కేవలం కీర్తనలు మాత్రమే కాకుండా గాయకుడిగా కూడా ఆయన గుర్తింపు పొందారన్నారు. శ్రీకృష్ణ భక్తునిగా ఆయన కీర్తనలు నేటికీ కర్ణాటక రాష్ట్రంలో ప్రాచుర్యంలో ఉన్నాయన్నారు. అనంతపురం జిల్లాలో అత్యధికంగా కురుబల జనాభా ఉందని, అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రస్థాయి వేడుకలు ఇక్కడే నిర్వహించేలా చేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. కురుబలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చింది తెలుగుదేశం పార్టీ మాత్రమేనన్నారు. ఈ రోజు పెనుకొండ ఎమ్మెల్యే సవిత మంత్రి అయినా, ఎంపిగా పార్థసారధి అయినా అది ముఖ్యమంత్రి చంద్రబాబు కురుబలకు ఇచ్చిన ప్రాధాన్యత వలనేన్నారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కురుబలకు ఇచ్చిన ప్రాధాన్యత వలనేనన్నారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కురుబల అభ్యున్నతి కోసం 850 కోట్లు ఖర్చు పెట్టారని, ఇప్పుడు అంతకంటే ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తారన్నారు. వారు ఆర్థికంగా సామాజికంగా మరింత ఉన్నత శిఖరాలకు వెళ్లాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

**గొర్రెల యూనిట్లు, రుణాలు అధికంగా ఇచ్చి కురుబల్ని ఆదుకోవాలి : రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత**

పరిటాల కుటుంబం మొదటి నుంచి కురుబలకు అండగాఉంటోందని, వారు కూడా కష్ట కాలంలో మా వెన్నంటే నడిచారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. పరిటాల రవి మొదటి నుంచి కురుబ కులస్తులకు ఏ కష్టం వచ్చినా అండగా నిలిచారన్నారు. పరిటాల రవి మరణాంతరం మా కుటుంబానికి కురుబలు అండగా నిలిచారన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో కురుబలు ఎ క్కువగా ఉ న్నారని వారికి గొర్రెల ఇన్సురెన్స్ చేయించే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. అదే విధంగా మంత్రికి, ఎంపికి రాప్తాడు నియోజకవర్గంలో కురుబలకు గొర్రెలు, మేకల యూనిట్లకు రుణాలు ఎక్కువగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

**కురుబలకు ఇది గొప్ప పండుగ : కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు**

కనకదాస రాష్ట్రస్థాయి జయంతోత్సవం కురుబలకు ఇది గొప్ప పండుగ అని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. జిల్లాలో కురుబలు చాలా మంది ఉన్నారని, వారికి చాలా సమస్యలు ఉన్నాయని, కేంద్రంలో కావాల్సిన నిధులు ఉన్నాయని, ఉమ్మడి అనంత జిల్లాకు అవసరమైన నిధులను తీసుకురావాలని ఎంపిలను కోరారు. రాష్ట్ర బిసి వెల్ఫేర్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ పోలా భాస్కర్, రాష్ట్ర బిసి వెల్ఫేర్ సంచాలకులు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున మాట్లాడుతూ.. కనకదాస రాష్ట్రస్థాయి జయంతోత్సవాలను ఘనంగా నిర్వహించడం పట్ల చాలా సంతోషంగా ఉందన్నారు.

**రాష్ట్ర ముఖ్యమంత్రికి, ఉప ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు : జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్**

శ్రీభక్త కనకదాస రాష్ట్రస్థాయి జయంతోత్సవాలను అనంతపురం జిల్లాలో నిర్వహించడం పట్ల చాలా సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి టిజి భరత్‌కి, రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పను న్నులు, శాసనసభ వ్యవహారల శాఖ మంత్రి వర్యులు పయ్యావుల కేశవ్‌కి, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులుకి ధన్యవాదాలు త ఎలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం, హిందూపురం ఎంపిలకు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే, రాప్తాడు ఎమ్మెల్యే, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే, విశిష్ట అతిథులుగా పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం రాష్ట్రస్థాయి కనకదాసు జయంతోత్సవాల కార్యక్రమాన్ని విజయవంతం చేసిన జిల్లా కలెక్టర్‌కి శాలువా కప్పి మెమొంటో అందజేసి మంత్రి సన్మానించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు జగదీష్, జిల్లా కురుబ కుల సంఘాల నాయకులు తిప్పటి ఈశ్వరయ్య, తగరకుంట క ృష్ణమూర్తి, ఆంజినేయులు, ఆవుల కృష్ణయ్య, గంగులకుంట రమణ, సీనయ్య, విఠలగౌడ్, బాలాజీ, మల్లికార్జున, సోమశేఖర్ తదితరులను మంత్రి శాలువా క ప్పి సన్మానించారు. తదనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన విద్యార్థులకు మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, ఆర్డిఓ కేశవనాయుడు, డిటిడబ్ల్యూఓ రామాంజినేయులు, డిఆర్‌డిఏ పిడి ఈశ్వరయ ్య తహశీల్దార్ హరికుమార్, పలువురు ప్రజా ప్రతినిధులు, కురుబ, వెనుకబడిన తరగతుల సహకర సంఘాల నాయకులు, ఆయా శాఖల అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# సర్వం... సాయిమయం..



**పుట్టపర్తి రూరల్ నవంబర్ 18 ప్రభాతవార్త:**
ప్రపంచ మానవాళిని ఆధ్యాత్మిక బోధనలతో సేవా మార్గం వైపు నడిపించిన ప్రేమ మూర్తి, ఖిఅందరినీ సేవించు అందరినీ ప్రేమించుఖి సుత్తితో ప్రపంచవ్యాప్తంగా భక్తులను సంపాదించుకున్న భగవాన్ సత్యసాయి బాబా 99 వ జయంతి వేడుకలు అశేష భక్తజనకోటి సందోహం నడుమ వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సోమవారం ఉదయం 9 గంటలకు పెద్ద వెంకమరాజు కళ్యాణ మండపం లో రథాన్ని రంగురంగుల పుష్పాలతో, తోరణాలతో వర్ణ శోభితంగా అలంకరించారు. రత్నాకర్ వంశీయులు సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, జిల్లా ఎస్పీ ( రత్న, సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు, అధికారులు, నాయకులు, బాబా భక్తులు రతన్ ప్రశాంత నిలయం ఉత్తర ద్వారం వరకు తీసుకువచ్చారు. అప్పటికే సాయి కుల్వంత్ సభ మండపంలో సత్యసాయి సమాధి వద్ద సత్యనారాయణ వ్రతాలను పూర్తి చేసి హనుమత్ సమేత సీతారాములు, వేణుగోపాల స్వామి ఉత్సవ విగ్రహాలను అందంగా అలంకరించి, మంత్రోచ్ఛారణ లు, మేళ తాళాల మధ్య వేద పండితులు రథంలో కొలువు తీర్చారు. ఆర్జే రత్నాకర్ కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించ ఉత్సవాన్ని ప్రారంభించారు. పట్టణ ప్రధాన వీధిలో రథయాత్ర సాగుతుండగా ఇరువైపుల నుంచి భక్తులు పెద్ద ఎత్తున పూలు చల్లి మొక్కులు తీర్చుకున్నారు. రథం ముందు భాగంలో బాల వికాస్ విద్యార్థులు నిర్వహించిన గరాటా నృత్యాలు, కీలు గుర్రాలు, నంది కోలలు,నెమలి నృత్యాలు, దశావతార నృత్యరూపకం భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. సుమారు 11 గంటల 30 నిమిషాలకు రథయాత్ర హనుమాన్ సర్కిల్ కు చేరుకుంది. యువకులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను స్థానికులతోపాటు విదేశీ భక్తుల సైతం ఆ అపురూప దృశ్యాలను వీడియోలు తీసుకొని భద్రపరుచుకున్నారు. కొందరు కళాకారులతో సెల్ఫీలు తీసుకుంటూ సంబరపడ్డారు. లోక కళ్యాణం కోసం సత్యనారాయణ వ్రతం రథోత్సవానికి ముందు భక్తులు సత్యసాయి మహా సమాధిని అందంగా అలంకరించి పూజలు చేశారు అనంతరం వర్షాలు విస్తారంగా కురిసి పాడిపంటలతో ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని కాంక్షిస్తూ సాయి కుల్వంత్ మందిరంలో సాయి సత్య నారాయణ వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి విచ్చేసిన 2700 మంది భక్తులతో రిత్వికులు, వేద పండితులు గతాన్ని చేయించారు. ఒకే వేదికపై సత్యసాయి, సత్యనారాయణ స్వామి, హనుమంతుడు సమేతా సీతారాములు, వేణుగోపాల స్వామి విగ్రహాలను ఉంచి అత్యంత భక్తులు శ్రద్ధలతో వ్రతాన్ని నిర్వహించారు. అలరించిన సంగీత గాన కచేరి సత్యసాయి బాబా 99 వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని సాయంత్రం సాయి కుల్వన్ సభ మండపంలో కలైమమని డాక్టర్ ఓ ఎస్ రావు మరియు వారి బృందం నిర్వహించిన అద్భుతమైన సంగీత కచేరి భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో వందలాది మంది దేశ విదేశీ భక్తులతో పాటు సేవాదళ్ సభ్యులు సాయి విద్యార్థులు పాల్గొన్నారు. నారాయణ సేవకు పోటెత్తిన భక్తజనం బాబా జయంతి ఉత్సవాల సందర్భంగా ప్రశాంతి నిలయంలో సోమవారం ప్రారంభించిన మహా నారాయణ సేవకు భక్తులు పోటెత్తారు. వేణుగోపాల స్వామి రథోత్సవం ముగిసిన వెంటనే మేనేజింగ్ ట్రస్ట్ కి ఆర్జే రత్నాకర్ అన్న ప్రసాదాల పంపిణీ ప్రారంభించారు.
తొలి రోజు అన్న ప్రసాదంలో చపాతి, కేసరి బాత్, కుర్మా, పెరుగన్నం,పలావ్ అందజేశారు. పురుషులకు మహిళలకు వేరువేరుగా క్యూలైన్లు ఏర్పాటు చేసి పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి సమకోటి ఆదినారాయణ, మైనార్టీ నాయకుడు మహమ్మద్ రఫీ, మాజీ మున్సిపల్ చైర్మన్ పిసి గంగన్న, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కొండమరాజు, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ సునీల్ వైట్ల, పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ. డీఎస్పీ విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద, సిఐ సునీత, సేవా ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణరావు, చలం, కోటేశ్వరరావు, రాష్ట్ర సేవాదళ్ కోఆర్డినేటర్ విశ్వనాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపర్తిలో అట్టహాసంగా ప్రారంభమైన సత్యసాయి బాబా జయంతి ఉత్సవాలు ..

- దేశ విదేశాల నుంచి భారీగా తరలి వచ్చిన భక్తులు..
- సత్యసాయి నామస్మరణతో మారుమ్రోగిన పుట్టపర్తి పురవీధులు
- వైభవంగా వేణుగోపాల స్వామి రథోత్సవం ..
- అలరించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు.



ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకు వస్తున్న ఆర్జే రత్నాకర్. చిత్రంలో డిఎస్పి ఆర్డిఓ తదితరులు



సత్యనారాయణ వ్రతంలో వేలాదిగా పాల్గొన్న భక్తులు



చిన్నారులను నృత్యరూపకం

హిందూపురం మున్సిపల్ కార్యాలయం మున్సిపల్

# డిఎంఏ ఆదేశాలు బేఖాతర్

- బలరామిరెడ్డికి చైర్మన్ ఛార్జ్ ఇవ్వకుండా వివక్ష
- మూడు నెలలుగా చైర్మన్ పోస్ట్ ఖాళీ
- బాలయ్య ఇలాఖాలో స్తంభించిన అభివృద్ధి



**హిందూపురం నవంబర్ 18 ప్రభాతవార్త**
హిందూపురంలో మున్సిపల్ అధికారులు పక్షపాతానికి కేరాఫ్ అడ్రస్ గా మారుతూ సాక్షాత్తు మున్సిపల్ డిఎంఏ ఇచ్చిన ఆదేశాలనే బేఖాతర్ చేయడం సంచలనంగా మారుతోంది. మూడు నెలలుగా ఖాళీగా ఉన్న మున్సిపల్ చైర్మన్ పోస్టులో వైస్ చైర్మన్ బలరాం రెడ్డిని తాత్కాలిక చైర్మన్గా నియమిస్తూ డిఎంఏ ఈనెల 8న ఆదేశాలిస్తూ దానిని అమలు చేయాలని స్థానిక మున్సిపల్ కమిషనర్ సంగం శ్రీనివాసులకు ఉత్తర్వులు ఇచ్చారు. వ్యక్తిగత సెలవు పై వెళ్ళిన కమిషనర్ సోమవారం తిరిగి విధుల్లో చేరారు. ఇప్పటికే మూడు నెలల నుంచి మున్సిపల్ కౌన్సిల్ సమావేశాలు జరగకపోవడంతో అభివృద్ధి స్తంభించింది అన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని వెంటనే స్పందించాల్సిన కమిషనర్ ఉదాసీనంగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం. ఇదే అంశంపై మీడియా ప్రతినిధులు పలుమార్లు ప్రశ్నించగా ఇంకా తను ఉన్నతాధికారులను సంప్రదించాల్సి ఉందని దాటవేత ధోరణిలో సమాధానాలు ఇవ్వడం విడ్డూరంగా మారింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వైస్ చైర్మన్ బలరామిరెడ్డిని చైర్మన్ గా నిర్ణయించడం వల్లే ఈ నిర్లక్ష్యానికి కారణంగా తెలుస్తోంది. ఇదిలా ఉండగా అసెంబ్లీ ఎన్నికల ముందు కొన్ని నెలలు సరిగా కౌన్సిల్ జరగకపోవడం, ప్రస్తుతం మూడు నెలలుగా చైర్మన్ పోస్ట్ ఖాళీగా ఉండి కౌన్సిల్ జరగకపోవడంతో ఎమ్మెల్యే బాలకృష్ణ ఇలాఖా లో అభివృద్ధి స్తంభించిపోయింది. కాగా తెలుగుదేశం పార్టీ తరఫున ఇప్పటికే సీనియర్ కౌన్సిలర్ డిఈ రమేష్ కుమార్ చైర్మన్ అభ్యర్థిగా ఎంపిక కాగా ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసి చైర్మన్ ను ఎన్నుకునేంతవరకు బలరాం రెడ్డి ఆ పదవిలో కొనసాగుతారు. ఆగస్టు 12న అప్పటి చైర్ పర్సన్ తన పదవికి రాజీనామా చేయగా అదే నెల 20 న కౌన్సిల్ సమావేశం ప్రత్యేకంగా ఏర్పాటై దానిని ఆమోదించింది. స్థానిక సంస్థల హక్కులు, చట్టాలకు అనుగుణంగా కౌన్సిల్ సమావేశం ఖచ్చితంగా మూడు నెలల్లోపు నిర్వహించకపోతే కారకులపై చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఒకవైపు డిఎంఏ దీన్ని దృష్టిలో ఉంచుకొని ఆదేశాలు ఇచ్చి 10 రోజులు గడిచినా ఇప్పటికైనా అమలు చేయాలన్న స్పృహ లేకపోవడం, మరోవైపు హిందూపురం మున్సిపాలిటీలో ఎక్కడికక్కడ నిలిచిపోయిన పనుల ఆమోదం కోసం సత్వర సమావేశం ఏర్పాటు చేయాలన్న ఆలోచన లేకపోవడం శోచనీయం. మున్సిపల్ డిఎంఏ ఆదేశాలను కూడా పట్టించుకోకుండా ఎవరి పర్మిషన్ కోసం కమిషనర్ ఎదురు చూస్తున్నారని పలువురు కౌన్సిలర్ లు బహిరంగంగా, మున్సిపల్ ఉద్యోగులు అంతర్గతంగా ప్రశ్నిస్తున్నారు.

## తాగునీరు అందించాలని వినతి..

డి,హిరేహాళ్, నవంబర్ 18 ప్రభాతవార్త:


కాళీ బిందెలతో కాలనీ మహిళలు, సిపిఎం నాయకులు

ప్రభుత్వ అధికారులు, పంచాయితీ కార్యదర్శి దళితులను నిర్లక్ష్యం చేయకుండా తాగునీరు అందించి సమస్యను పరిష్కరించాలని సిపిఎం మండల కార్యవర్గ సభ్యుడు మల్లికార్జున డిమాండ్ చేశారు. సోమవారం డి. హిరేహాళ్ మండలం గొడిసెలపల్లి ఎస్సీ కాలనీలో ఆయన ఆ కాలానికి చెందిన వ్యక్తులు కృష్ణ, మహిళలతో కలిసి గ్రామంలో ఎస్సీ కాలనీలో గత 5 నెలలుగా త్రాగు నీరు అందడం లేదని ఒ ప్రకటన ద్వారా తెలిపారు. గ్రామంలో పలు కాలనీ ల్లో త్రాగునీరు వృధాగా రోడ్లపై పోతు మురికి కాలువుల పాలవుతుందని ఎస్సీ కాలనీలో తాగునీటి కోసం కాలనీవాసులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. విధ్యార్థుల తల్లిదండ్రులు తాగునీటికోసం తమ పిల్లలను పాఠశాల మాన్పించాల్సిన దుస్థితి నెలకొందని ఈ పరిస్థితుల నుండి కలనీవాసులకు ఉపశమనం కల్పించలని ఆయన అధికారఉలను ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఎంపీడీవో తన కింది స్థాయి అధికారులతో పాటు పంచాయితీ కార్యదర్శికి ఆదేశాలు జారీచేసి తాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో తాగునీటి కోసం కాలనీ వాసులతో కలిసి ఉద్యమాలు చేస్తామని ఆయన ప్రకటన ద్వారా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సునీల్, ప్రశాంతు, భవాని, వంద్రమ్మ, రంగమ్మ, గౌరమ్మ, శిల్ప, అంజనమ్మ, నాగమ్మ, ఎర్రమ్మ, మమత, పార్వతి, చిలకమ్మ, రాము, గంగమ్మ, కెంచమ్మ, ఉలిగమ్మ, ఇంద్రమ్మ, కేశక్క, గంగన్న, రంగన్న, ఎన్నప్ప, రామాంజినేయులు, రాజు, రామాంజినేయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్విజ్, డ్రాయింగ్ పోటీలు

డి.హీరేహాళ్, నవంబర్ 18 ప్రభాతవార్త:


పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయ అధికారిని హెచ్. ఉషారాణి ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిబాపూలే స్కూల్ విద్యార్థులకు క్విజ్ మరియు డ్రాయింగ్ పోటీని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా మహాత్మజ్యోతి బాపూలే స్కూల్ ఉపాధ్యాయులు సౌజన్య, వాణి, శోభా, మహాలక్ష్మి, రోజా తదితరులు హాజరైయ్యారు.

## కేటీఎస్ లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు అభినందనలు

రాయదుర్గం రూరల్, నవంబర్ 18 ప్రభాతవార్త:


అభినందనలు తెలుపుతున్న అధ్యాపకులు

స్థానిక కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లకు బి. అబ్దుల్ రెహామాన్ గుజరాత్ లోని హేమచంద్రా చార్య విశ్వవిద్యాలయంలో 7 రోజుల పాటు జాతీయ సమైక్యత శిబిరంలో బృందచర్చ, మేక్ ఇన్ ఇండియా, సైబర్ సెక్యూరిటీ, వ్యక్తిగత వికాసం, మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలు, బృంద నృత్యం, సాంప్రదాయ వస్త్రాధారణ మొదలగు కార్యక్రమాలలో పాల్గొని చక్కని ప్రదర్శన ఇచ్చి, తిరిగి వచ్చిన సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆర్ రఘురామమూర్తి వైసన ప్రిన్సిపాల్ డా. శ్రీనివాసులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డి. నారాయణ, జి కోదండరాములు, దొడ్డ నాగప్ప, కామర్స్ అధ్యాపకులు పరిషా ఫిర్దోష్, వినోద్ కుమార్, పాండురంగ తదితరులు పాల్గొన్నారు.

## అహుడా చైర్మన్‌ను కలిసిన జనసైనికులు

శెట్టూరు, నవంబర్ 18 ప్రభాతవార్త


అహుడా చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యం

మండలంలోని లక్ష్మంపల్లి గ్రామానికి చెందిన జనసైనికులు జిల్లా కేంద్రంలోని నూతన అహుడాచైర్మన్ టిసి వరుణ్ స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వర్‌నున బిసి స్టేట్ చైర్మన్‌గా ప్రకటించడంతో వారిని కూడా కలిసి శుభాకాంక్షలు తెలియజేశ్సారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, బాలు, బాబు, ఆనంద్ కార్తిక్ పాల్గొన్నారు.

## శుభకార్యానికి హాజరైన రాష్ట్ర ఉపాధ్యక్షుడు

శెట్టూరు, ననవంబర్ 18 ప్రభాతవార్త


నూతన వధువరులతో హనుమంతరాయ చౌదరి

మండలలోని యాట కల్లుగ్రామానికి చెందిన తలారి చంద్రమౌళి కుమారుడు బాలరాజు వెడ్స్ జ్యోతి వివాహ రిసెప్షన్‌లో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. శుభకార్యానికి విచ్చేసిన తెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షులు హనుమంతరాయచౌదరిని అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. తన అభిమానుల్ని ప్రతి ఒక్కరిని పేరుపేరునా పలకరిస్తూ వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గౌరమ్మ జాతర, వాల్మీకి, కనకదాసు జయంతి ఉత్సవాలకు హాజరైన టిడిపి నేతలు

బ్రహ్మసముద్రం, నవంబర్ 18 ప్రభాతవార్త


గౌరమ్మ జాతర, వాల్మీకి, కనకదాసు జయంతి ఉత్సవాలకు హాజరైన టిడిపి నేతలు

కళ్యాణదుర్గం నియోజకవర్గం, బ్రహ్మసముద్రం మంలం బైరవాని తిప్ప పంచాయితీ, పోలేపల్లి గ్రామంలో జరుగు శ్రీ గౌరీదేవి జాతరకు అలాగే శ్రీమహర్షి వాల్మీకి, కనకదాసు జయంతి ఉత్సవాలకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డిఎన్.మూర్తి పాల్గొన్నారు. కార్యక్రమంలోమాజీ సర్పంచు రామచంద్రప్ప, తెలుగుదేశం పార్టీ నాయకులు టి.వన్నూరుస్వామి, బి.పాతన్న, పూలకుంట తిప్పేస్వామి, కొళ్ల తిప్పేస్వామి, జంబప్ప ఈశ్వరప్ప, మంజునాథ, కె.సోమశేఖర్, సి.మంతేష్, కె.కరేగౌడ్, సత్యానందం, హెచ్.రాజన్న, కె.శివలింగ తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు ఆదేశాల మేరకు మాకు ఇంటి స్థలం అప్పగించాలి

రాయదుర్గం రూరల్, నవంబర్ 18 ప్రభాతవార్త:

రాయదుర్గం పట్టణం నందు సర్వే 516/2లో 2.26సెంట్ల భూమిలో 81మంది లబ్దిదారులకు 2023లో ఇంటి స్థలాలు మంజూరు చేశాయని, ఈ స్థలానికి సంబంధించిన లబ్దిదారులు ఇల్లు నిర్మించుకునేందుకు ప్రయత్నిస్తే అక్కడఉన్న కొంత మంది మాకు ఈ స్థలం తహాసీల్దార్ మంజూరు చేశారని, అక్రమంగా మాపెకొంత మంది దౌర్జన్యానికి దిగుతున్నారని దొమ్మర సంఘం వారు తహాసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొలకాల్మూరు రోడ్డు చెక్‌పోస్టు వద్ద ఉన్న పొలంలో 516/2లో పేదలకు సంబంధించి 81మంది లబ్దిదారులు అర్జీలు మంజూరు చేయగా వారి కోసం స్థలం కేటాయించినట్లు అప్పటి తహాసీల్దార్ మంజూరు చేశారని, అదనంతరం కొంత మంది ఈ పట్టాలకు సంబంధం లేని వారు ఇక్కడ రాత్రిసమయంలో ఇచ్చి గుంటలు తవ్వి మమ్మలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. హైకోర్టు ఆదేశాలు ఉన్నా కూడా ఈ సర్వే నెంబరు భూమిని ఆన్‌లైన్ నందు ఎక్కించి చిట్టా అండంల్ మంజూరు చేయాలని మరియు ఈవిషయం పెండింగ్‌లోఉందన్నారు. కావునతహాసీల్దార్ పరిశీలించి సర్వేనంబరును బ్లాక్‌చేసి చిట్టాఆడంగల్‌ను తొలగించి ఆ స్థలాలను జేసిబితో అసను చేసుకోవడానికి, పట్టాదార్లు వారి పట్టా స్థలాములో పునాదులు తీసుకోవడానికి మాకు అనుమతి మంజూరు చేయాలని కోరారు.

## బాలికలపై జరిగే లైంగిక దాడుల పట్ల అప్రమత్తంగా ఉండాలి - సిడిపిఓ లక్ష్మి

ధర్మవరం, నవంబర్ 18 ప్రభాతవార్త



మాట్లాడుతున్న సిడిపిఓ లక్ష్మి


విద్యార్థినీలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

బాలికలపై జరిగే లైంగిక దాడుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిడిపిఓ లక్ష్మి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు అధికారి సుదావర లక్ష్మి ఆదేశాల మేరకు జిల్లా బాలల పరిరక్షణ సమితి, చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో పట్టణంలోని కొత్తపేట మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సమాజంలో ఏదో ఒక చోట బాలికలపై లైంగిక వేదింపులు జరుగుతున్నాయని, వాటి పట్ల ప్రతి ఒక్కబాలిక జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. బాలల హక్కులు జీవించే హక్కు రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, భాగస్వామ్యం హక్కులకి భంగం కలిగినట్లైతే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని తెలిపారు. పిల్లలపట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తు ఉన్నట్లు తెలిస్తే మీ తల్లిదండ్రులకి పోలీసులకు, 1098కి ఫిర్యాదు చేయాలని తెలిపారు. బాలికలు ప్రణతి, లాస్య, బాల్య వివాహాలు ఎ ందుకు జరుగుతున్నాయి అనే వాటి గురించి మాట్లాడారు. పిల్లలు మంచి ప్రవర్తన కలిగి ఉన్నట్లైతే ఏ తల్లిదండ్రులు వివాహం చేయడానికి పూనుకోరని మన ప్రవర్తనే మనలని కాపాడుతుందని తెలిపారు. తదుపరి పిల్లలకు బహుమతులు అందజేశ్సారు. ఈ క ఆర్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ సమితి రక్షణ అధికారి నాగలక్ష్మి, సిఐఎఫ్ జిల్లా కోఆర్డినేటర్ కొండప్ప, సూపర్‌వైజర్లు అరుణ, మనిమాల, లతకిరణ్, హెచ్ఎం మేరి, టీచర్లు రమేష్, శారద, పాఠశాల విద్యార్థినిలు, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

## కంబదూరు మండలం నూతన ఎంపిపిగాకురుబ లక్ష్మిదేవమ్మ

కంబదూరు, నవంబర్ 18 ప్రభాతవార్త


ఎంపిపిగా బాధ్యతలు స్వీకరిస్తున్న కురుబ లక్ష్మిదేవమ్మ


కురుబ లక్ష్మిదేవమ్మను సన్మానిస్తున్న దృశ్యం

కంబదూరు మండలం నూతన ఎంపిపిగా సోమవారం రాళ్లనంతపురం ఎంపిటిసి కురుబ లక్ష్మిదేవమ్మ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. గతంలో జరిగిన స్థానికసంస్థల ఎన్నికల్లో ఎంపిటిసిగా గెలిచి అప్పట్లో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు ఎంపిపి తలారి తిమ్మ రాజమ్మ వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేయడంతో కురుబ లక్ష్మిదేవమ్మ ఎంపిపిగా బాధ్యతలు చేపట్టారు. ఈ ప్రమాణ స్వీకారం మహోత్సవానికి కళ్యాణదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్‌సిపి ఇన్‌చార్జ్, మాజీ ఎంపి తలారి రంగయ్య, వైసిపి నేత ఉమా మహేశ్వరనాయుడు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వైసిపి నాయకులు వారికి పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకార మహోత్సవంలో తలారి రంగయ్య, ఉమా మాట్లాడుతూ.. కనకదాసు జయంతి రోజున కురుబ మహిళ లక్ష్మిదేవమ్మ, ఎంపిపిగా ప్రమాణ స్వీకారం చేపట్టడం శుభ పరిణామం అన్నారు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో పని చేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్తపై సైనికుల్లాగా ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. ఎంపిపి మాట్లాడుతూ.. మండల అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. నూతన ఎంపిపికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం ఎంపిపి కుమారుడు యువనాయుడు భీమేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ ప్రముఖ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, మండల ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

కంబదూరు, నవంబర్ 18 ప్రభాతవార్త


మృతిచెందిన యువకుడు

కర్ణాటక కె రాంపురం వద్ద ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కంబదూరుకు చెందిన రఫి(24)అనే యువకుడు మృతి చెందాడు. పని నిమిత్తం స్నేహితులతో కలిసి ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా పావగడ నుంచి వస్తున్న బొలెరో వాహనం ఢీ కొనడంతో ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో మరో ఇద్దరికి కాళ్లు విరిగినట్లు తెలుస్తోంది.

## వైసీపీ కేంద్ర కార్యాలయంలో కనకదాసు జయంతి వేడుకలు

### - పాల్గొన్న ఉషశ్రీ, దీపికా, వేణురెడ్డిలు

హిందూపురం టౌన్ ,నవంబర్ 18 ప్రభాతవార్త


కనకదాసు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ సీఎం జగన్, దీపిక, వేణురెడ్డి

తాడేపల్లి లోని వైయస్సార్సీపి కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కనకదాసు జయంతి వేడుకలలో సత్యసాయి జిల్లా వైసీపీ అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ హిందూపురం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త దీపిక వైసిపి నాయకుడు వేణు రెడ్డి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి కనకదాసు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకృష్ణ భగవానుడికి కనకదాస గొప్ప భక్తుడని ఆధునిక కవిగా ప్రజలలో భక్తి సామాజిక బాధ్యత సమత్వం పెంపొందిస్తూ ఆయన చేసిన కీర్తనలు సదా ఆచరణీయమని అన్నారు.

## కనకదాసకు నాయకుల నివాళి

హిందూపురం ,నవంబర్ 18 ప్రభాతవార్త


కనకదాసకు నివాళులర్పిస్తున్న నాయకులు

భక్త కనకదాస జయంతి సందర్భంగా సోమవారం హిందూపురం పట్టణంలో పలువురు నాయకులు నివాళులర్పించారు నివాళులర్పించిన వారిలో తెలుగు దేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు కొల్లకుంట వద్దే అంజనప్ప, టిడిపి పట్టణ అధ్యక్షుడు డి ఈ రమేష్, మున్సిపల్ చైర్ పర్సన్ బలరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ గని, బిజెపి నాయకుడు చలపతి, ఉన్నారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ భక్త కనకదాస అందరికీ దిశా నిర్దేశం చేశారని, అందరూ సంఘటితంగా పోరాడితే మనం ఏదైనా సాధించగలమని చెప్పి కీర్తనల ద్వారా ఊరూరా తిరిగి ప్రతి ఒక్కరినీ చైతన్యవంతం చేశారన్నారు

## ప్రారంభమైన అన్నదానం

హిందూపురం టౌన్ ,నవంబర్ 18 ప్రభాతవార్త


మాల ధారణ భక్తులకు బిక్ష వడ్డిస్తున్న దృశ్యం

పట్టణంలోని బెంగుళూరు రోడ్డులో వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో మాలాధారణ భక్తులకు సోమవారం నుండి అన్నదాన కార్యక్రమం ప్రారంభమైంది ఈ సందర్భంగా మొదటి రోజు మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘని కమిటీ అధ్యక్షుడు డి ఈ రమేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా అబ్దుల్ గని మాలాధారణ భక్తులకు అన్నం వడ్డించారు 48 రోజులపాటు నిత్యం అన్నదాన కార్యక్రమం జరుగుతుందని మాల ధారణ భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిటీ సభ్యులు కోరారు.

## భక్తి శ్రద్ధలతో గౌరీదేవికి పూజలు

బ్రహ్మసముద్రం, నవంబర్ 18 ప్రభాతవార్త


గౌరీదేవిని పల్లకిలో ఊరేగిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని పోలేపల్లి గ్రామంలో గౌరిదేవి విశిష్ట పూజలు నిర్వహించారు. రకరకాల పూలతో అమ్మవారిని అలంకరించి పల్లకిలో పూర వీధుల గుండా బాజా భజంత్రీలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## సిసి రోడ్లను పరిశీలించిన డిఈ

బెలుగుప్ప, నవంబర్ 18 ప్రభాతవార్త


సిసి రోడ్లను పరిశీలిస్తున్న డిఈ

మండల పరిధిలో కోనంపల్లి గ్రామంలో ఆరు లక్షల నిధులతో నిర్మించిన రెండు సిసి రోడ్లను డిఇ రసూల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిసి రోడ్లలో నాణ్యమైన ఇసుక, సిమెంట్, కంకరలను వేయాలని పని చేసే కార్మికులకు తెలిపారు. అందుకు కాంట్రాక్టర్, ఆవులన్న సర్పంచు రామ్మోహన్ చౌదరి అదే విధంగా చేస్తామని ఇంజినీర్‌కు తెలిపారు. అనంతరం ఈ సిసి రోడ్లను నిర్మించిన తర్వాత 20 రోజులు నీళ్ల వాటిమీదికి వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ ఇంజినీర్ పరుశురామ్, అనిమిరెడ్డి గ్రామ సచివాలయం, గ్రామ ఇంజినీర్ సతీష్, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తిప్పయ్య దొడ్డిలో రోడ్లకు మట్టి

బ్రహ్మసముద్రం, నవంబర్ 18 ప్రభాతవార్త


రోడ్డుకు మట్టి వేయించిన దృశ్యం

మండల కేంద్రంలోని తిప్పయ్య దొడ్డిలో రోడ్లు అద్వానంగా ఉన్న దృష్ట్యా యంఎల్‌ఏ సురేంద్రబాబు, కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు ఆదేశాల మ ఏరకు రోడ్లకు 50 ట్రిప్పున ఎర్రమట్టిని మాజీ యంపిటిసి తిప్పేస్వామి ఆధ్వర్యంలో రోడ్డు పక్కల ఉన్న కంప చెట్లను తొలగించి మల్లితోలించి చదును చేసి ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చేయించారు. ఈ కార్యక్రమంను ఎంపిడిఓ నందకిషోర్ పరిశీలించి ఇంకను చిన్న చిన్న గుంతలకు కొద్ది మట్టి వేయించాలి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నందకిషోర్‌తోపాటు మాజీ ఎంపిటిసి తిప్పేస్వామి, టిడిపి నాయకుడు గౌడ పాల్గొన్నారు.

## వేట కొడవలితో కణేకల్లు క్రాస్‌లో గుర్తు తెలియని వ్యక్తులు హల్చల్

కణేకల్లు, నవంబర్ 18 ప్రభాతవార్త:


కణేకల్లు క్రాస్‌సింగ్‌లో వేడకొడవలితో తిరుగుతున్న వ్యక్తి

మండల పరిధిలోని కణేకల్లు క్రాస్‌లో గుర్తు తెలియని వ్యక్తులు ద్విచక్ర వాహనంపై తిరుగుతూ సోమవారం వేటకొడవలతో హల్చల్ చేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారు. స్థానికులు తెలిపిన సమాచారం మేరకు కణేకల్లుక్రాస్ అవని గార్డెన్ ప్రాంగణములో ద్విచక్ర వాహనాన్ని విడిచి వేట కొడవలతో తారాసపడుతున్న వారిని ప్రజలు గమనించి పట్టుకోవడానికి పోగా ద్విచక్ర వాహనాన్ని వదిలి పరారైనట్లు తెలిపారు. ఈ అగాంతకులు దేని కోసం వచ్చారని ప్రజలు రకరకాలుగా చెప్పుకుంటున్నారు. కణేకల్లుక్రాస్ లోని ఇంటిని కొల్లగొట్టడానికి వచ్చారా లేక ఎవరైనా హతమార్చేకొచ్చారా, లేకుంటే ఆ పరిసర ప్రాంతాల్లో ఉన్న గంధపు చెట్లను నరికి ఎత్తుకు వెళ్లడానికి వచ్చారా అన్న విషయాలు పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది. అగాంతకలు వదలి వెళ్ళిన ద్విచక్ర వాహనం నెంబర్ ఏపి 21ఏ డబ్ల్యు 1332ఈ బండిని వదిలి అగాంతకులు పరారయ్యారు. స్థానికుడు కొడవలి పట్టుకుని ఉన్న ఒకరిని తన సెల్‌ఫోన్ ద్వారా ఫోటో తీయడం ఆఫోటో వాహనం సోషల్ మీడియాలో హల్చల్ చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుంది.

## ఇల్లు లేని నిరుపేదలకు పట్టాలు మంజూరుచేసి ఐదులక్షలతో నిర్మాణం చేపట్టాలి

### పేదలకు గ్రామాలలో మూడు సెంట్లు, పట్టణంలో రెండు సెంట్లు స్థలం ఇవ్వాలి.సిపిఐ

రాయదుర్గం, నవంబర్ 18 ప్రభాతవార్త:


సచివాలయం వద్ద నిరసన తెలిపి, వినతిపత్రం అందిస్తున్న సిపిఐ నాయకులు

రాయదుర్గం తాలుకా వ్యాప్తంగా పట్టణాల్లోనూ, గ్రామాలల్లో ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేసి రూ. 5లక్షలతో ఇంటి నిర్మాణాలు చేపట్టాలని సిపిఐ తాలుకా కార్యదర్శి ఎం.నాగార్జున డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని 21,22వ వార్డు సచివాలయం వద్ద పట్టణంలోను మరియు గ్రామాల్లోని ఇల్లు లేని నిరుపేదలతో అర్జీలు స్వీకరించి ఆయా సచివాలయం కేంద్రాలోను సిపిఐ పార్టీ నాయకులు, లబ్దిదారులతో కలిసి వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంటు, పట్టణాల్లో ఒక సెంటు చొప్పున ఇళ్ల స్థలాల పట్టాలు మంజూరు చేసిందన్నారు. అందులో చాలా మంది పేదలకు ఇప్పటివరకు ఇళ్ల స్థలాలు చూపలేదని, గతంలో ఇచ్చే ఒక సెంటు స్థలం పేదల నివాసానికి ఏమాత్రం సరిపోదని భారత కమ్యూనిస్టు పార్టీ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికెఎంయులు ప్రభుత్వానికి చెప్పినప్పటికి ఖాతరు చేయకుండా నాటి ప్రభుత్వం మొండిగా ముందుకెళ్ళిందని, కాకిలెక్కలతో 32లక్షల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చినప్పటికి పేదలు ఆ స్థలాల పట్ల సుముఖత చూపలేదన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాలల్లో రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇస్తామని ఎన్నికల హామీ అనంతరం ఇచ్చిన హామీని త్వరిగతిన ప్రారంభించాలని, ప్రతి పేద ఇంటికి రూ.4లక్షల చొప్పున ఇస్తామని చెప్పడం కూడా జరిగిందని, ఇంటి స్థలాల కేటాయింపు పట్ల చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సానుకూలమే కానీ సిమెంట్, ఇసుక, ఇటుక, ఇనుము వాటి పరికరాలు విపరీతంగా ధరలు పెరిగిన సందర్భంగా అందుకు ఇనుము, ఇటుక, ఇసుక తదితర పరికరాలు ఉచితంగా ఇవ్వాలని, రూ.5లక్షలకు పెంచి గృహ నిర్మాణాలు చేపట్టాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సచివాలయం అధికారులకు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాయదుర్గం మండల కార్యదర్శి దుర్గన్న, ఏపి రైతు సంఘం తాలుకా అధ్యక్షుడు నరసింహులు, నాయకులు వెంకటేశులు, మాంతేష్, బాష, రాముడు, ఫారుక్, లబ్దిదారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వపోటీలు

చిలమత్తూరు, నవంబర్ 18 ప్రభాతవార్త


విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం చిలమత్తూరు గ్రంథాలయశాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రలోని జిల్లా పరిషత్ పొట్టి శ్రీరాములు ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు పద్మ, రాఘవేంద్ర, రత్నమయ్య, హర్షవర్ధన్‌రెడ్డి, ఎర్రిస్వామిల ఆధ్వర్యంలో సోమవారం వ్యాసరచన, వకృత్వ, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. ఇందులో గెలుపొందిన విజేతలకు గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు రోజున బహుమతులు అందచేయడం జరుగుతుందని గ్రంథాలయ అధికారి మల్లికార్జున తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు, పాల్గొన్నారు.

## శ్రీవీరభద్రస్వామి ఆలయంలో కార్తీకమాసం పూజలు

లేపాక్షి, నవంబర్ 18 ప్రభాతవార్త


శ్రీపాపనాశేశ్వరస్వామికి పూజలు నిర్వహించిన దృశ్యం

ప్రసిద్ధ శిల్ప కళారామంగా పేరొందిన లేపాక్షి శ్రీవీరభద్ర స్వామి దేవాలయంలో కార్తీక మాసం మూడవ సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించార. శ్రీపాపనాశేశ్వరస్వామికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో స్వామివారిని అలంకరించారు. ఈ సందర్భంగా భక్తజన సందోహం నడుమ స్వామివారికి ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ పూజా కార్యక్రమాల్లో ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కోడిపల్లిలో టిడిపి సభ్యత్వ నమోదు

లేపాక్షి, నవంబర్ 18 ప్రభాతవార్త

మండలంలోని కోడిపల్లి గ్రామంలో ఎంపిటిసి గంగాధర్, టిడిపి నాయకులు నాగరాజు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పలువురికి తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాజశేఖర్‌రెడ్డి, అక్కులప్ప, కుమార్, రామాంజి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

03ATP18_03ATP18.qxd 18-11-2024 PM 11:00 Page 1



# విద్యాశాఖలో అసంబద్ధ విధానాలకు స్వస్తి పలికిన ఆచరణాత్మక, తులనాత్మక శాస్త్రీయ విధానాన్ని అవలంభించాలి - పాఠశాలల పనివేళ పెంపు సరికాదు - ఫోర్టో నేతలు

అనంతపురం న్యూటౌన్, ననవంబర్ 18 ప్రభాతవార్త

విద్యాశ్శాఖలో అసంబద్ద విధానాలకు స్వస్తి పలికి ఆచరణాత్మక, తులనాత్మక శాస్త్రీయ విధానాన్ని అవలంబించాలని ఫోర్టో కరణం హరికృష్ణ, సెక్రెటరీ జనరల్ అంకాల కొండయ్య, గౌరవాధ్యక్షులు వెంకట్‌రెడ్డి, గౌరవ సలహాదారులు గాండ్లపర్తి శివానందరెడ్డి, ముఖ్య సలహాదారులు బలివాడ ధనుంజయరావు, కోశాధికారి చల్లగుండ్ల శ్రీనివాసరావు, కో చైర్మన్‌లు బృంద బాన్ డొలై, సోమరౌతు శ్రీనివాసరావు, మీడియా కన్వీనర్ బోనెల రమేష్‌లు ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. పాఠశాలల్లో వేళలను పెంచడం శాస్త్రీ విధానానికి, మనోవిశ్లేషణ సిద్ధాంతానికి వ్యతిరేకం అన్నారు. ఒకసారి అన్ని రాష్ట్రాల పాఠశాలల పని వేళలను పరిశీలించి చూస్తే దక్షిణాధి రాష్ట్రాల్లోనే కాకుండా అక్షరాస్యతలో దేశంలోనే అగ్రస్థానంలో ఉన్న కేరళలో ఉదయం 9:10 గంటల నుంచిసాయంత్రం 3 గంటల వరకు,కొన్ని పాఠశాలలు 10 నుంచి 4 గంటల వరకు, ఉన్నత పాఠశాలల్లో 7:30 నుంచి 1:30 వరకు నిర్వహిస్తారు. విరామ సమయంలో తీసేస్తే అన్ని పాఠశాలల గరిష్ట పని వేళలు ఐదు గంటలు మాత్రమే. తెలంగాణలో ఉదయం 9 నుంచి 4:15 వరకు నిర్వహిస్తున్నారన్నారు. అలాగే తమిళనాడులో ఉదయం 9 నుంచి సాయంత్రం 4:10 వరకు నిర్వహిస్తారు. విద్యార్థుల్లో గ్లానీ ఏర్పడకుండా 5 పీరియడ్లకు పరిమితం చేశారు. అంతేకాకుండా ప్రతి పీరియడ్‌కు మధ్య 10 నిమిషాల విరామం ఇచ్చారు. కర్ణాటకలో 8 నుంచి 1:30 వరకు, పాఠశాలలు నిర్వహిస్తారు. ఉత్తరాది రాష్ట్రాల్లో అతి పెద్ద రాష్ట్రం ఉత్తరప్రదేశ్‌లో 9:30 నుంచి 3:30 వరకు నిర్వహజస్తున్నారని తెలిపారు. అత్యంత నాణ్యతా ప్రమాణాలతో విద్యాబోధన నిర్వహిస్తున్న ఢిల్లీలో కూడా ఇటువంటి విపరీత ధోరణులు లేవని విశదీకరించారు. ఆంధ్రప్రదేశ్‌లో పని వేళలు పెంచడానికి పైలట్ ప్రాజెక్టు చేపట్టడంలోని ఔచిత్యమేమిటి..? ఇదొక భేతాళ ప్రశ్నగా మారిందన్నారు. మానవ మేదస్సును చిదిమేసే ప్రక్రియ అది. పనివేళల హెచ్చింపు అనివార్యమని ప్రభుత్వం భావిస్తే తద్వారా సాధజంచదలచుకున్న లక్ష్యాలను చదువు చెప్పే ఉపాధ్యాయులకు, సమాజానికి సమాధానం ముమ్మందు చెప్పాల్సి ఉందన్నారు. పాఠశాల పని వేళలు ఎ లా ఉండాలనేది విద్యార్థుల్లో అభ్యసన సంసిద్ధత, మ ఆనసిక పరిపక్వత, స్థానిక పరిస్థితులు, రవాణా సౌకర్యాలు, ప్రజల జీవన విధానం వంటి అనేక అంశాలు ప్రతిక్షేపిస్తాయి. 70 శాతానికి పైబడి గ్రామీణ ప్రాంత విద్యార్థులను ప్రామాణికంగా తీసుకుని ప్రయోగాలు చేయాలి తప్ప అన్ని వసతులు కలిగిన పట్టణ ప్రాంతాలను బేరీజు వేయకూడదు. ఇప్పటికే ఆంగ్ల మధ్యమ ప్రభావంతో తీవ్ర మానసిక ఒత్తిడి వల్ల విజ్ఞనం సన్నగిల్లి వస్తున్న అత్తెసరు ఫలితాలకు విరుగుడు కనుక్కోవాలన్నారు. పరిశోధన, విశ్లేషణ ఉత్తమ ఫలితాలకు మార్గం సుగమం చేస్తాయన్నారు. పాఠశాల ప్రార్థనా సమయాన్ని 10 నుంచి 25ని పెంచారు. ఈ ఉష్ణోగ్రత వల్ల ఇప్పటికే కొంత మంది పిల్లలు కళ్లు తిరిగి పడిపోతున్నారన్నారు. ఆ సంఖ్య మరింత పెరగవచ్చన్నారు. ఉన్నత పాఠశాలకు వచ్చే పిల్లలు దూర ప్రాంతాల నుండే వస్తారు. రవాణా సౌకర్యాలు అన్ని వేళలా అందుబాటులో ఉండవు. సరైన సమయానికి పాఠశాలలకు చేరుకోవాలంటే చాలా ముందుగా బయలు దేరాల్సి ఉంటుంది. సాయంత్రం ఇల్లు చేరడమూ లేటు అవుతుంది. ఎక్కువ సమయం ఉండ వలసి రావడం వల్ల ఆకలిని నిగ్రహించుకోవాల్సి వస్తుంది. అది వారి ఆరోగ్య ంపై ప్రభావం చూపుతుందన్నారు. మహిళా ఉపాధ్యాయినులు కూడా కొందరు ఈ సమస్యకు గురికావచ్చని విశ్లేషించారు. పిల్లలకు తగినంత విశ్రాంతి కూడా ముఖ్యం అంటూ చలికాలంలో త్వరగా చీకటి పడుతుంది. బాల బాలికలు వారి ఊర్లకు త్వరగా చేరుకోవడం కష్టమవుతుందని తెలి పారు. పిల్లలు ఎక్కువ సమయం బోధనలో ఉండటం వలన అలిసిపోయే అవకాశం ఉందన్నారు. సాయంత్రపు వ్యాయామ విద్య, ఇతర కోకరికులర్ యాక్టివిటీస్‌లో చురుకుగా పాల్గొనలేకపోవచ్చు అని పేర్కొన్నారు. అది వారి వ్యక్తిత్వ వికాసంపై ప్రభావం చూపుతుందన్నారు. మధ్యాహ్న భోజన సమ యం పెంచారు కానీ ఇప్పుడున్న 40ని సరిపోతుందన్నారు. ఉదయం స్వల్ప విరామంలో వారానికి 3 రోజులు మాత్రమే రాగిజావ ఉంటుంది. మిగిలిన రోజుల్లో, సాయంత్రం వరకు ఎక్కువ సమయం ఖాళీ కడుపుతో ఉండాల్సి వస్తుందని విశదీకరించారు. మనకు జూన్ నుండి సెప్టెంబర్ వరకు ఉష్ణోగ్ర తలు అధికంగానే ఉంటాయి. చలికాలంలో త్వరగా చీకటి పడుతుంది. కాబట్టి పెరిగిన సమయం ప్రతికూలంగా ఉండవచ్చునన్నారు. విద్యా రంగ శ్రేయస్సు దృష్ట్యా పాఠశాలల పనివేళల పెంపు మానుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ?అర్హులైన వారందరికి ఇంటి స్థలాలు ఇవ్వాలని సిపిఐ వినతి

## ఇచ్చిన వాగ్దానాలను అమలు పరచని కూటమి ప్రభుత్వం

బుక్కరాయసముద్రం, నవంబర్ 18 ప్రభాతవార్త

అర్హులైన వారందరికి ఇంటి స్థలాలు కేటాయించి గృహనిర్మాణం పనులు చేపట్టి పేదలను ఆదుకోవాలని సిపిఐ నాయకులు ప్రభుత్వన్ని డిమాండు చేశారు. సోమవారం బుక్కరాయసముద్రం పంచాయితీ పరిదిలోని అన్ని గ్రామ సచివాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅథితులుగా సిపిఐ శింగనమల నియోజకవర్గం కార్యదర్శి నారాయణ స్వామి,మండల కార్యదర్శి మర్రిస్వామి, నియోజకవర్గం వ్యవ సాయ కార్మిక సంఘం కార్యదర్శి శ్రీనివాసులు,చేతి వృత్తుల దారుల జిల్లా ప్రధాన కార్యదర్శి హరిక్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతూ ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే గ్రామాల్లో 3 సెం ట్లు, పట్టణప్రాంతాల్లో 2 సెంట్లు స్థలం కేటాయించి పక్కా ఇండ్లు కట్టిస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి దాదాపు 6 నెలలు కావస్తున్న ఇంతవరకు ఇంటి స్థలాల పై ఎక్కడ కూడ మాట్లడలేదు ఇంటి స్థలాల ప్రస్తావన ఏ కేబినెట్ మీటింగ్‌ల్లో కూడ చర్చించలేద న్నారు. ఇప్పటికైయిన కూటమి ప్రభుత్వం ఇంటి స్థలాల పై దృష్టి పెట్టి అర్హులైన వారందరికి ఇంటి పట్టాలు మంజూరుచేసి పక్కా ఇండ్లు కట్టిస్తారని అన్ని గ్రామ సచివాలయాల దగ్గర ధర్నా కార్యక్రమం చేపట్టి సంబందిత అదికారులకు వినతి పత్రాలు అందజేయడం జరిగిందనా న్నరు.



సచివాలయం సిబ్బందికి వినతి పత్రం అందజేస్తున్న సిపిఐ నాయకులు

ఈ కార్యక్రమంలో వారితో పాటు సిపిఐ మండల సహా య కార్యదర్శి శ్రీనివాసులు, తిరుపత య్య, వ్యవ సాయ సంఘం మం డల కార్యదర్శి పెద్దతిరుప తయ్య ,రాఘవేంద్ర కాలని సెక్రటరీ నాగేంద్ర,అ నంతసాగం కాలని సెక్రటరి సుభా న్,ఏబీవర్ధన్ కాలనీ ఈశ్వర్,కర్ణ, ఐలమ్మకాలని నాగరాజు,శర్మకాలని కార్యదర్శి మునీర్ తదితిరులు పాల్గొన్నారు.

## .ప్రభుత్వ ఉన్నత పాఠశాలల పనివేళలు యథాతతంగా కొనసాగించానలి ప్రభుత్వానికి విజ్ఞప్తి - కె.ఓబుళపతి

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 18 ప్రభాతవార్త

.ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో పని వేళలు ఉదయం 9 గంటల నుంచి 4 గంటల వరకు కొనసాగుతుంది. ఈ పని వేళలు విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు అందరికీ ఆమోదయోగ్యమైంది ఉంది. దీనిని మార్చాలని ఎవరూ కోరు కోలేదు. కానీ ప్రస్తుతం ప్రభుత్వం పని వేళలను 9 గంటల నుంచి 5 గంటల వరకు ఉండే విధంగా చేయాలి అని ఆలోస్తున్నట్లు సమాచారం. ఈ పనివేళలు వలన దూరప్రాం తాలకు, పల్లెలకు పో యే విద్యార్థులకు కష్టం అవుతుంది. కావున ప్రభుత్వం దీనిని పునరా లోచించాలని, ప్రస్తుతం కొనసాగుతున్న పని వేళలు ఉదయం 9 గంటలు నుంచి 4 గంటలు వరకు కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.ఓబుళపతి, రాష్ట్ర గౌరవాధ్యక్షులు వి.రాజమో హన్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడా సింహాద్రి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హెచ్.గిరిధర్‌రెడ్డిలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఒక ప్రకటనలో తెలిపారు.



కె.ఓబుళపతి

## కోడి పందేల స్థావరంపై పోలీసుల మెరుపుదాడి.. ఏడుమంది అరెస్ట్

కూడేరు, నవంబర్ 18 ప్రభాతవార్త

స్థానిక మండల పరిధిలోని కూడేరు శింగంపల్లి గ్రామాల మధ్యలో ఉన్న రామదుర్గం ఆంజినేయస్వామి సమీపంలోని గుట్లలో సోమవారం తెల్లవారుజామున కోడి పందాలు ఆడుతున్నారని పక్కా రాబడిన సమాచారం ప్రకారం సిఐ శివరాముడు తమ సిబ్బందితో కలిసి అటవీ ప్రాంతంలో చాకచక్యంగా పందెం రాయుళ్ల వెంటపడి తమ ఆధీనంలోకి తీసుకున్నట్లు సమా చారం. ఈ సందర్భంగా సిఐ శివరాముడు మాట్లాడుతూ.. రాయదుర్గం ఆంజినేయస్వామి ఆలయం సమీపంలో మాకు అందించిన సమాచారం మ ఏరకు క ఓడి పందాలు ఆడుతున్న వారిని రెడ్ హ్యాండెడ్‌గా ఏడుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. కోడిపందాలు ఆడుతున్న వారిలో శింగంపల్లి కూడేరు, అనంతపురం అరవకూరు, కరుట్లపల్లి, గ్రామాలకు సంబంధించిన వ్యక్తులు ఉన్నట్లు సిఐ తెలిపారు. వారి ద్వారా 14 ద్విచక్ర వాహనాలు 6 సెల్ ఫోన్లు 10,500 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన విలేకర్లకు తెలిపారు. పట్టుపడిన ఏడు మందిపై కేసు నమోదు చేసి మిగతావారికి కోసం గాలింపు చర్యలు చేపట్టామని త్వరలోనే వారిని అదుపులోకి తీసుకుని వారిపై కూడా కేసు నమోదు చేస్తామని విలేకర్లకు తెలిపారు.



సిఐ శివరాముడు

# కలియుగ పురుషుడు శ్రీ భక్త కనకదాసు

## - బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్‌బాబు

అనంతపురం కల్చరల్, నవంబర్ 18 ప్రభాతవార్త

శ్రీ భక్త కనకదాస రాష్ట్రస్థాయి జయంతోత్సవంలో భాగంగాసోమవారం అనంతపురం నగరంలని గుత్తిరోడ్డులో ఉన్న కనకదాస విగ్రహానికి బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్‌బాబుతోపాటు ఆ సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కనకదాసు విగ్రహ్యానికి పుష్పమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్‌బాబు మాట్లాడుతూ.. శ్రీభక్త క నకదాస అందరికీ దశ, దిశ నిర్దేశం చేశ్శారని, అందరూ సంఘటితంగా పోరాడితే మనం ఏదైనా సాధజంచగలమని చెప్పి క ఈర్తనల ద్వారా ఊరూరా తిరిగి ప్రతి ఒక్కరినీ చైతన్యవంతం చేశ్శారన్నారు. ప్రతి ఒక్కరూ దేవుని దర్శనం చేసుకోవాలనే ధ్యేయంగా ఆయన మార్గనిర్దేశం చేశారన్నారు. శ్రీ భక్త కనకదాస యుగ పురుషుడని, కరుబ కులానికి వన్నెతెచ్చిన వ్యక్తి అని, ఆయన అడుగు జాడల్లో తామంతా నడిచేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర గౌడ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి డికె రామలింగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్, యువజన అధ్యక్షుడు మనోజ్‌కుమార్, విద్యార్థి సంఘ అధ్యక్షుడు కేశవ గౌడ్, విద్యార్థి టౌన్ ప్రెసిడె ట్ భరత్, బిసి సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కనకదాసు విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

## జేఎన్‌టియుఏలో బాధ్యతుల చేపట్టిన పలువురు డైరెక్టర్లు

అనంతపురం సిటీ, నవంబర్ 18 ప్రభాతవార్త

జెఎన్‌టియుఏలో ఇటీవల డైరెక్టర్లుగా నియమితులైన పలువురు ఆచార్యులు సోమ వారం బాధ్యతలు చేపట్టారు. డైరెక్టర్ ఆఫ్ అకాడమిక్ ఆడిట్ డైరెక్టర్గల దుర్గా ప్రసాద్ అడ్మిషన్ డైరెక్టర్‌గా సురేష్‌బాబు, ఇండస్ట్రియల్ రిలేషన్స్, ప్లేస్‌మెంట్ డైరెక్టర్‌గా కిరణ్మయిలు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. తమపై నమ్మకం ఉంచి డైరెక్టర్‌గా నియమించిన ఇన్‌చార్జ్ వైస్ ఛాన్సలర్ సుదర్శన్‌రావు, రిజిస్ట్రార్ క ృష్ణయ్యలకు కృతజ్ఞతలు తెలియజేశారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి తమవంతు కృషిచేస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ సందం ్భంగా వారు విసి సుదర్శన్‌రావును కలవగా యూనివర్సిటీకి మంచిపేరు తెచ్చేలా పని చేయాలంటూ సూచించారు. పలువురు డైరెక్టర్లుబోధనేతర సిబ్బంది, ఔట్‌సోర్సి ంగ్ సిబ్బంది నూతనంగా బాధ్యతలు చేపట్టిన డైరెక్టర్లను కలిసి పుష్పగుచ్చాలను అందించి అభినందించారు.




దుర్గా ప్రసాద్‌ను అభినందిస్తున్న విసి సుదర్శన్‌రావు

## గ్రామాల్లో పేదలకు వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలి

కూడేరు, నవంబర్ 18 ప్రభాతవార్త

ఇల్లు లేని ప్రతి ఒక్క పేదవాడికి గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలని తక్షణమే కేటాయించాలని ఇళ్ల నిర్మాణం కోసం ఐదు లక్షలు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. కార్మిక సంఘం జిల్లా నాయకులు కేశవరెడ్డి గత ప్రభుత్వం లో ఇళ్ల స్థలాలు పట్టణాలకి దూరంగా నివాసయోగ్యం కాని ప్రాంతాల్లో కేటాయి ంచడం జరిగింది. అందులో చాలా మంది పేదలకు ఇప్పటి వరకు ఇళ్ల స్థలా లు చూపలేదు. కూటమి ప్రభుత్వంలో ఇచ్చిన హామీలలో మూడు సెంట్లు గ్రామాల్లో పట్టణాలు రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు వెంటనే మంజూరు చేయా లని కార్మిక సంఘం డిమాండ్ చేసింది. డిమాండ్లతో కూడిన పత్రాన్ని విఆర్ ఓ ఎర్రమ్మకు అందజేశారు. ఇందులో కార్మిక సంఘం నియోకవర్గ ఇన్‌చార్జ్ పెరుగు సంగప్ప, మండల కార్యదర్శి నారాయణ, జిల్లా మహిళా విభాగం నాయకురాలు పార్వతి, రమణప్ప, రమణ, మలరాయుడు తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# న్యాయ కార్యాలయాల తరలింపు అడ్డుకుంటాం

## అనంతపురం నగర డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర రెడ్డి

అనంతపురం ఓల్డ్ టౌన్ నవంబర్ 18 ప్రభాతవార్త కర్నూలు కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న లోకాయుక్త, హ్యూమన్ రైట్స్ కార్యాల యాలను ఇతర ప్రాంతాలకు తరలించడాన్ని అడ్డుకుంటామని అనంతపురం నగర డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి అన్నారు. సోమవారం అనంతపురం మున్సిపల్ కార్యాలయంలోని ఆయన చాంబర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అత్యంత వెనుకబడిన జిల్లాలుగా పేరు ఉన్న రాయలసీమ ప్రాంతంలో అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా కేటాయించిన లోకాయుక్త ,హ్యూమన్ రైట్స్ కమిషన్ కార్యాలయాలను కూటమి ప్రభుత్వం స్వార్ధ ప్రయోజనాల కోసం తరలించే కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఇది రాయలసీమ వాసుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర విభజన గాయాలు మానక ముందే ఇలా కార్యాలయాల తరలింపు చేపట్టి పభుత్వం మరింత గాయాలను చేస్తోందని ఆవేదనను వ్యక్తం చేశారు అభివృద్ధి చేయాల్సి న పాలకులు ఇలాంటి అనాలోచితం నిర్ణయాల వల్ల నష్ట ం చేకూరు తోందన్నారు నదీ జ లాల విషయంలో కానీ పదవుల విష యంలో కానీరా యలసీమకు తీవ్ర అన్యాయం జరుగుతుందని , ఫ్యాక్షన్ పీడిత ప్రాంతాల అభివృద్ధి కోసం రాజశేఖర్ రెడ్డి అమలు చేసిన అనేక సంస్కరణలు జగన్మో హన్ రెడ్డి నాయకత్వంలో కొనసా గిస్తూ కర్నూలు న్యాయ రాజ ధా నిగా చేయాలని సంకల్పించి అడు గులు ముందుకు వేశారని దురుద్దే శపూర్వకంగా కూటమి ప్రభుత్వం సదరు ఉద్దేశాన్ని బూట్లు పోడచా లని ఉద్దేశంతో కార్యాలయాల తరలింపు కార్యక్ర మాన్ని చేపడుతుందని అన్నారు కార్యాలయాల తరలింపు తక్షణం ఆపాలని లేని ఎడల అన్ని మిత్ర పక్షాలు ప్రజాసంఘాలు తో కలుపుకొని వైఎస్సార్సీపీ పార్టీ తరఫున పోరాటాలు చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## అహూడ చైర్మన్ ను కలిసిన వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ అంకె ఈశ్వరయ్య

అనంతపురం ఓల్డ్ టౌన్ నవంబర్ 18 ప్రభాతవార్త అనంతపురం హిందూపురం డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా నియమించబడిన టిసి వరుణ్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ అంకె ఈశ్వరయ్య ,జనసేన మహిళ నాయకురాలు శశిరేఖ లు ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడికి ప్రాధాన్యత లభించడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వరుణ్ మాట్లాడుతూ వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ గా ఈశ్వరయ్యకు అవకాశం లభించినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## తిమ్మాపురం గ్రామంలో వరి పంటకోత ప్రయోగాలు

కూడేరు, నవంబర్ 18 ప్రభాతవార్త

మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామ పంచాయితీ పరిధిలోని కరుట్లపల్లి గ్రామంలో మంజునాథ రైతు వరి పంట పొలంలో బిపిటి 5204 రకం వరి పంటను వ్యవసాయ రెవెన్యూ శాఖ అధికారుల ఆ ధ్వర్యంలో పంట కోత ప్రయోగం సోమవారం చేపట్టారు. ఈ ప్రయోగంలో 5:5 విస్తీర్ణంలో 12 కెజిల 5 గ్రాములు దిగుబడి వచ్చింది. అనగా ఎకరానికి 19 క్వింటాళ్ల దిగు బడి వచ్చి నట్లు అధికారులు గుర్తించారు. ఈ ఖరీఫ్‌లో ఎక్కువగా తుపాన్ల వల్ల, వర్షాల వల్ల, చీడపీడల వలన దిగుబడి బాగా తగ్గిందని తెలిపారు. దిగు బడి మా మూలుగా నలబై క్వింటాళ్లు రావాల్సిన చోట 21 క్వింటాళ్ల తక్కువ దిగుబడి వచ్చినట్లు అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి విజయ్ కుమార్, ఏఎస్ఓ ఆశ, విఏఏ రాజకుమార్, ఇన్సు రెన్స్ అధికారులు భాషా, వ్యవసాయ సిబ్బంది గ్రామ రైతులు పాల్గొ న్నారు.



వరి పంట క్రాప్ ఇన్సురెన్స్ చేస్తున్న దృశ్యం

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

## కార్మికులకు తెలియజేసిన పంచాయితీ కార్యదర్శి యు.హిదయతుల్లా.

అనంతపురం రూరల్,నవంబర్18ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం రుద్రంపేట పంచాయితీలోని డ్రైనేజీ కాలువలు,వీధులు ప్రతిరోజు శుభ్రం చేస్తు పంచాయితీ లోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పంచాయితీ కార్మికులకు కార్యదర్శి యు.హిదయతుల్లా తెలియజే శారు. సోమవారం రుద్రంపేట పంచాయితీలో డ్రైనేజీ కాలువలను టిడిపి నాయకులతో కలసి ఆయన దగ్గర ఉండి కార్మి కులతో శుభ్రం చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయితీలో నివసించే ప్రజలు ఎవరు ఆనారోగ్యం బారినపడకుండా తగు చర్యలు తీసుకోవాలని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించడంతో ఆయన ఆదేశాల మేరకు పంచాయితిలో ప్రతి రోజు డ్రైనేజీ కాలువలు కార్మికులతో శుభ్రం చేయించి కాలువలపై బ్లీచింగ్ పౌడర్‌ను వేయించి,ప రిసరాలను పరిశుభ్రంగా ఉంచడం జరుగుతు ందన్నారు.అనంతరం చంద్రబాబు నగర్‌లో నూతన డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలని కాలనీ ప్రజలు ఎమ్మెల్యే దగ్గుపాటీ ప్రసాద్‌ను కోరడంతో ఆయన వెంటనే కాలనీలో నూతన డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలని కార్యదర్శికి, స్థానిక టిడిపి నాయకులను ఆదేశిం చడంతో ఆయన ఆదేశాల మేరకు పంచా యితీ కార్యదర్శి యు.హిద యతుల్లా టిడిపి నాయకులతో కలసి చంద్రబాబు నగర్‌లో పర్యటించి డ్రైనేజీ కాలువ సమ స్యపై ప్రజలతో మాట్లాడి తప్పకుండా కాలనీలో డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేసి ఎటువంటీ ఇబ్బందులు కలగకు ండా చర్యలు తీసుకోవడం జరుగుతు ందని కాలనీ ప్రజలకు తెలియజేశారు.



డ్రైనేజీ కాలువలు శుభ్రం చేయిస్తున్న యు.హిదయతుల్లా.టిడిపి నాయకులు.

## అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

పామిడి, నవంబర్ 18 ప్రభాతవార్త

ఏసిడిపిఓ నాగమణి సోమవారం పట్టణంలోని కాలవగడ్డవీధి అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, చిన్నారుల హాజరు పట్టికను పరిశీలించారు. గర్భిణీలు బాలింతలు చిన్నారులకు పౌష్టికాహారం, సరుకుల పంపిణీపై ఆరా తీశారు. విధుల పట్ల నిర్లక్ష్యాన్ని సహించబోమని హెచ్చరించారు. కేంద్రంలో చిన్నారుల వ్యాధులను గుర్తించి అందుకను గుణంగా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు జరు గుతున్నస్క్రీనింగ్,రక్త పపరపీక్షలను పకడ్బందీగా చేపట్టాలని ఏసిడిపిఓ నాగ మణి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త రజియా, సహాయకురాలు సోనిబాయి, ఏఎన్ఎం మహేశ్వరీ, ఆశా కార్యకర్తలు సుగుణ, భింధు, చిన్నారులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



చిన్నారులకు నిర్వహిస్తున్న రక్త పరీక్షలు పరిశీలిస్తున్న ఏసిడిపిఓ నాగమణి

# టిడిపి పార్టీ సభ్యత్వంతో రూ.5లక్షల బీమా. - చిన్నంపల్లి సర్పంచ్

అనంతపురం రూరల్,నవంబర్ 18 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం చిన్నంపల్లి పంచాయితీలోని ప్రతి టిడిపి నాయకుడు,కార్యకర్త పార్టీ సభ్యత్వంను వారి కుటుంబ సభ్యులతో చేయించి ఆదే విధంగా ఇతర కుటుంబ సభ్యులతోను చేయించాలని చిన్నంపల్లి గ్రామ పంచాయితీ గ్రామ సర్పంచ్ శివశంకర్,టిడిపి నాయకులు కోరారు. మల్లయ్య కాలనీలో స్థానిక నాయకులతో సభ్యత్వ నమోదుపై సమావేశం నిర్వహించి టిడిపి పార్టీ సభ్యత్వ నమోదులో భాగంగా వారు గ్రామంలోని టిడిపి కుటుంబాలతో పార్టీ సభ్యత్వ నమోదు చేయించి సభ్యత్వ కార్డులను అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు చిన్నంపల్లిలో గత కొన్న రోజులుగా టిడిపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాని చేపట్టీ అనేక మందితో సభ్యత్వం చేయించి వారికి సభ్యత్వ కార్డులను అందించడం జరుగుతుందన్నారు. పార్టీ సభ్యత్వం తీసు కుంటే సభ్యత్వం కార్డుపై రూ5 లక్షలు బీమా ఉంటుందని కావున గ్రామంలోని ప్రతి కుటుంబం పార్టీలకు అతీతంగా సభ్యత్వం చేసుకోవాలని ఆదే విధంగా ప్రతి టడిపి నాయ కు డు,కార్యకర్త పార్టీ ఉంటేనే మన అం దరం ఉన్నామని ఆ విషయాని ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకుని బాధ్యతతో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంను నిర్వహించి ప్రతి ఒక్కరితో సభ్య త్వం చేయించాలన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశం నిర్వహించిన టిడిపి నాయకులు.

## .ఉమ్మడి అనంతపురం జిల్లా లో బీసీ స్టడీ సర్కిల్ ప్రారంభం..

### నిరుద్యోగ యువతకు ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు.

### ...అనంతపురం జిల్లా తేదేపా అధికార ప్రతినిధి సరిపూటి రమణ

అనంతపురం అర్బన్ నవంబర్ 18, ప్రభాత వార్త రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల డీఎస్సీ అభ్యర్థులకు శనివారం నుంచి రాష్ట్ర ప్రభుత్వం బీసీ స్టడీ సర్కిల్ ద్వారా ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్లు ప్రారంభించడం పట్ల నిరుద్యోగ యువకులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని అనంతపురం జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ పేర్కొన్నారు సోమవారం సరిపూటి రమణ మాట్లాడుతూ సీఎంగా చంద్రబాబు నాయుడు మెగా డీఎస్సీ ద్వారా 16, 347 పోస్టుల భర్తీ భర్తీ చేయాలని నిర్ణయించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ బీసీ స్టడీ సెంటర్లో 66 బీసీలకు, ఎస్సీలకు 20 శాతం, ఎస్టీలకు 14 చొప్పున సీట్లు, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 10 శాతం సీట్లు కేటాయించారు. రెండు నెలల ఉచిత కోచింగ్ సమయంలో అభ్యర్థులకు నెలకు 1500 స్టయిఫండ్, స్టడీ మెటీరియల్ కోసం 1000 రూపాయలు ఇస్తారన్నారు. ఈ బీసీ స్టడీ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ అవకాశాన్ని ఉమ్మడి అనంతపురం జిల్లా నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ప్రజల సమస్యలు పరిష్కరానికే ప్రజా సమస్యల పరిష్కర వేదిక

అనంతపురం రూరల్, నవంబర్ 18 ప్రభాతవార్త:

అనంత రూరల్,అర్బన్ మండలాల తహశీల్దార్ కార్యాల యాల్లో నిర్వహించిన మండల ప్రజా సమస్యల పరిష్కర వేదిక కార్యక్ర మానికి తహశీల్దార్లు హరికుమార్ ,మోహన్‌కుమార్ నిర్వహించగా ఈ కార్యక్రమానికి పలు శాఖల అధికారులు హజరైయ్యారు. రూరల్ ప్రజా సమస్యల పరిష్కర వేదికలో పలు ల్యాండ్ సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు తహశీల్దార్ స్వీకరించారు.అదే విధంగా అర్బన్ తహశీల్దార్ ప్రజా సమస్యల వేదికకు అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ హరికుమార్ తెలిపారు.ప్రజల సమస్యలు పరిష్కరించాడానికే ప్రజా సమస్యల పరిష్కర వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తహశీల్దార్లు తెలిపారు.



ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న తహశీల్దార్లు.

## జాబ్ మేళా..

అనంతపురం న్యూటౌన్, ననవంబర్ 18 ప్రభాతవార్త

అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లా నిరుద్యోగ యువకులకు ఫార్చ్యూన్ కనెక్ట్ కంపెనీ వారు ఈ నెల 20న ఉదయం 10 గంటలకు ప్రభుత్వ బాలుర ఐటిఐ అనంతపురంలో జాబ్ మేళా నిర్వహించబడునని ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ సి.రామ్మూర్తి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. విద్యార్థులు ప్రభుత్వ/ప్రైవేట్, ఐటిస పాసైన విద్యార్థులు తమ బయోడేటా పాటూ 10వ తరగతి, ఐటిఐ,మార్ ్స మెమో, ఆధార్‌కార్డు, ఫోటోలు, పాన్‌కార్డు, బ్యాంక్‌పాస్‌బుక్, క్యాస్ట్‌సర్టిఫికెట్‌తో కలిపి రెండు సెట్లుతోహాజరై ఈ అవకాశాన్ని ప్రతి అభ్యర్థి సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## కేదారేశ్వరస్వామి వత్రం

పామిడి, నవంబర్ 18 ప్రభాతవార్త

శ్రీభోగేశ్వరస్వామి దేవాల యంలో సోమవారం పలు గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు కేదారేశ్వరస్వామి వ్రతాన్ని ఆచరించారు. కార్తిక మాసం మూ డవ సపోమవారాన్ని పురస్కరించుకుని దేవాలయంలో నోముల పండుగ పేరుతో భక్తులు ఈ వ్రతాన్ని ఆచరిస్తారని అర్చకులు తెలిపారు. స్వామివారి సంకల్ప పూజల అనంతరం 21 గ్రంథులు గల పట్టుదారాలను పూజ ప్రతిఫలంగా చేతికి ధరించారు.కుటుంబం అభివృద్ధి చెందుతుందన్న ప్రగాఢ విశ్వాసంతో ఈవ్రతం చేస్తారని తెలియజేశారు.



కేదారేశ్వరస్వామి వత్రాన్ని చేస్తున్న భక్తులు

## పాఠశాల పనివేళల్లో మార్పు సరికాదు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 18 ప్రభాతవార్త

ప్రస్తుతం రాష్ట్రంలో పాఠశాల పనివేళల్లో మార్పు చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి మంచిది కాదని, విద్యార్థులకి అనుకూలంగా దూర ప్రాంతం నుంచి వచ్చే పిల్లలకు బస్సు సౌకర్యము వాళ్ల శ్రేయస్సు దృష్ట్యా పాఠశాల సమయం ఉదయం 10 గంటల నుంచి 9 గంటలకు పాఠశాల పనివేళలను మార్పు చేయడం జరిగిందని, ఇవాళ పల్లె ప్రాంతాల నుంచి ఉదయాన్నే విద్యార్థులకు 9 గంటలకు పాఠశాల వదిలేస్తే ఐదు లోపల పిల్లలకు ఇళ్లకు వెళ్లడానికి అనుకూలమైన సమయం, అలా కాకుండా ఐదు గంటల వరకు పిల్లలు పాఠశాలలో ఉంటే పాఠశాల నుంచి ఇళ్లకు తిరిగి వెళ్లడానికి సరైన సదుపాయం లేక ఇబ్బంది పడ్తారని ఉద్దేశ్యంతోనే గతంలో ఉన్న పాఠశాల సమయాన్ని వన్ అవర్ తగ్గించి తొమ్మిది గంటలకు పెట్టడం జరిగిందని గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు గుజ్జల శివయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి దేగావత్ రవీంద్రనాథ్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## విద్యార్థుల కోసం ఆధార్ సెంటర్ ఏర్పాటు

### - వెంటాడుతున్న సర్వర్ సమస్యలు

కూడేరు, నవంబర్ 18 ప్రభాతవార్త

స్థానిక మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠవాలలో విదా ్యర్థుల కోసం ఆధార్ సెంటర్‌ను సోమవారం ఏర్పాటు చేశారు. విద్యార్థులకు ఆఫర్ ఐడి, క్రియేట్ చేయడం కోసం తలెత్తిన డేట్ ఆఫ్ బర్త్, సర్ నేమ్ మార్పుల కోసం, విద్యార్థుల తల్లిదండ్రులు ఆధార్ కేంద్రాలకు పరుగులు పెడుతున్నారు. కూడేరు సచివాలయంలో ఉన్న ఆధార్ కేంద్రాన్ని విద్యా ర్థులను దృష్టిలో పెట్టుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మార్చడం జరిగింది. కానీ అక్కడ సర్వర్ ప్రాబ్లంగా ఉండడంతో, సోమవారం 10 ఆధార్‌కార్డులు కూడా అప్‌డేట్ కానీ పరిస్థితి ఏర్పడి ఉంది. 40 వరకు టోకెన్లు ఇచ్చారు. టోకెన్ల కోసం విద్యార్థుల తల్లిదండ్రులు ఎగబడుతున్నారు. మరొక ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయానలి ఆయా గ్రామాల విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. అలాగే సర్వర్ సమస్యలు తలెత్తకుండా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులను కోరుతున్నారు.



సర్వర్ ఇబ్బందులతో వేచిఉన్న దృశ్యం

**CHANGE OF NAME**

I,SANE PREMASEKHARA REDDY (OLD NAME ) S/O SANE GANGI REDDY ,H.NO-5/5,SANEVARI PALLI,NALLAMADA ,S.S-DT,A.P CHANGING MY NAME FROM SANE PREMASEKHARA REDDY (OLD NAME) TO **SANE PREMASEKHAR REDDY** (NEW NAME) HENCEFORTH I AM BEING CALLED AS **SANE PREMASEKHAR REDDY** (NEW NAME) FOR ALL PURPOSE.

**CHANGE OF NAME**

I,REDDI VANDLA ANIL KUMAR (OLD NAME ) S/O VENKATASIVA REDDY REDDY GOVINDAREDDY ,H.NO-29-1-149/E,ANIL INDUSTRIES,KOTNUR, HINDUPUR, S.S-DT,A.P CHANGING MY NAME FROM REDDI VANDLA ANIL KUMAR (OLD NAME) TO **REDDI VANDLA ANIL KUMAR REDDY** (NEW NAME) HENCEFORTH I AM BEING CALLED AS **REDDI VANDLA ANIL KUMAR REDDY** (NEW NAME) FOR ALL PURPOSES.

04ATP18_04ATP18.qxd 18-11-2024 PM 10:54 Page 1



# సమాజంలో అసమానతలపై గొంతెత్తిన సాహిత్యకారుడు భక్త కనకదాసు

## - భక్తకనకదాసు జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



భక్త కనకదాసు విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యేలు, ఎంపిలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు



ఎమ్మెల్యే దగ్గుపాటిని సన్మానిస్తున్న మంత్రి సవిత తదితరులు

అనంతపురం అర్బన్, నవంబర్ 18 ప్రభాతవార్త

సమాజంలో నెలకొన్న అసమానతలపై గొంతెత్తిన సాహిత్య కారుడు భక్త కనకదాసు అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గు పాటి ప్రసాద్ అన్నారు. నగరంలో జరిగిన భక్త కనకదాసు రాష్ట్ర స్థాయి జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా పాతూరు గుత్తి రోడ్డులో ఉన్న భక్త కనకదాసు విగ్రహానికి పూలమా లలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కెటిఆర్ ఫంక్షన్ హాల్లఓ జరిగిన కనకదాసు జయంతి వేడుకల్లో ఆయన హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమశాఖ మంత్రి సవిత, ఎంపిలు పార్థసారధి, అంబికా లక్ష్మినారాయణ, ఎమ్మె ల్యే పరిటాల సునీత, అమిలినేని సురేంద్ర, కలెక్టర్ వినోద ్కుమార్, బిసి సంక్షే మ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర భంగా ఎమ్మె ల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. కర్ణాటక ప్రాంతంలో జన్మించిన భక్త కనకదాసు ఒక రాజ్యానికి సైనికుడిగా ఉండి కూడా అవన్నీ వదులుకొని, ఆధ్యాత్మిక బాటలో పయనించారన్నారు. కుల వ్యవస్థ, అసమానతలపై ప్రజల్లో చైతన్యం తెచ్చారన్నారు. కేవలం కీర్తన లు మాత్రమే కాకుండా గాయకుడిగా కూడా ఆయన గుర్తింపు పొందా రన్నా రు. శ్రీకృష్ణ భక్తునిగా ఆయన కీర్తనలు నేటికీ కర్ణాటక రాష్ట్రంలో ప్రాచుర్యంలో ఉన్నాయన్నారు. అనంతపురం జిల్లాలో అత్యధి కంగా కురుబల జనాభా ఉందని, అందుకే ముఖ్య మంత్రి చంద్రబాబు రాష్ట్ర స్థాయి వేడుకలు ఇక్కడే నిర్వహించేలా చేశార న్నారు. ముఖ్యమంత్రి చంద్ర బాబుకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. కురుబలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చింది తెలుగుదేశం పార్టీ మాత్రమే నన్నారు. ఈ రోజు పెనుకొండ ఎమ్మెల్యే సవిత మంత్రి అయినా, ఎంపిగా పార్థసారధి అయినా అది ముఖ్యమంత్రి చంద్రబాబు కురుబలకు ఇచ్చిన ప్రాధాన్యత వల నేన్నారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కురుబలకు ఇచ్చిన ప్రాధా న్య త వలనేనన్నారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కురుబల అభ్యు న్నతి కోసం 850 కోట్లు ఖర్చు పెట్టారని, ఇప్పుడు అంతక ంటే ఎక్కు వగా ప్రాధాన్యత ఇస్తారన్నారు. వారు ఆర్థికంగా సామాజికంగా మరింత ఉన్న త శిఖరాలకు వెళ్లాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కురుబ కార్పోరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, రాష్ట్ర బిసి వెల్ఫేర్ ప్రిన్సిపాల్ సెక్రె టరీ పోలా భాస్కర్, ఐఎఎస్, రాష్ట్ర బిసి వెల్ఫేర్ సంచాలకులు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, బిసి వెల్ఫేర్ డిడి కుష్బుకొఠారి, ఆర్డిఓ కేశవనాయుడు, డిటిడ బ్ల్యూఓ రామాం జినేయు లు, పలువురు ప్రజా ప్రతినిధులు, కురుబ, వెనుకబడిన తరగతు లసహకార సంఘాల నాయకులు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీమకు అన్యాయం చేసిందే జగన్ మోహన్ రెడ్డి

## ఐదేళ్లలో పాలన లో సీమ ప్రాజెక్టులు నిర్వీర్యం చేశారు

## - అనంతపురము జిల్లా తేదేపా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్



మాట్లాడుతున్న తెదేపా జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్..

అనంతపురం అర్బన్, నవంబర్ 18 ప్రభాతవార్త

ఆనంతపురము అర్బన్ మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి వ్యాఖ్యలు దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని అనంత ్పురము జిల్లా పార్టీ అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, ఏపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు, మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ గౌస్ మోద్దీన్ లు సంయుక్తంగా సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో పేర్కొన్నారు. గత ఐదేళ్ల మీ పాలనలో సీమ ప్రాజెక్టులన్నీ నిర్వీర్యం చేశారని ఆరోపించారు. ఉమ్మడి అనంతపురం జిల్లా మనవడిని, హంద్రీనీవాకు సమాంతర కాలువ తవ్వి పదివేల క్యూసెక్కుల నేటి సామర్థ్యాన్ని పెంచుతానని మీ నాయకుడు జగన్ రెడ్డి హామీ ఇచ్చింది మర్చిపోయారా? అని ప్రశ్నించారు ఐదేళ్ల కాలంలో హంద్రీనీవాకు ఒక్క రూపాయి నిధులైన కేటాయించావా? ఒక గంపెడు మట్టి తీశావా? అని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అసలు రాయలసీమలో అభివృద్ధి జరిగిందంటే.. 2014 నుంచి 2019 వరకు కాదా అన్నారు అనంతపురము జిల్లాకు కియా పరిశ్రమ తీసుకువచ్చి ప్రత్యక్షంగా 10,000 మందికి పరోక్షంగా వేలాదిమ ందికి ఉపాధి కల్పించిన ఘనత మా నాయకుడు చంద్రబాబుకు దక్కుతు ందన్నారు ఐదేళ్ల మీ జగన్ రెడ్డి పాలన విధ్వంసకరంగా జరిగిందనే ప్రజలు నమ్మారు కాబట్టే మీ పాలనకు ఓటుతో గుణపాఠం చెప్పారు.. ఈ విషయా న్ని మీరు మరువద్దండి. ఐదు నెలల కూటమి ప్రభుత్వంలో... ఇప్పటికే ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ఓవైపు... అభివృద్ధి పనులు ఓవైపు వేగంగా జరుగుతున్నాయని. మీ పాలనలో రోడ్డులో పడిన ఒక గుంతైన పూడ్చారా? ఇది మీ వైసిపి ఐదేళ్ల పాలనకు పరాకాష్ట కు చేరిందన్నారు ఐదు నెలల మా ప్రభుత్వంలో.. రోడ్ల పనులు వేగంగా జరుగుతున్నాయి. ఇది కూటమి ప్రభుత్వ అభివృద్ధి తాలూకాకు నిదర్శనం కాదా అన్నారు ఇంతకు మీరు ఎమ్మెల్యేగా.. ఐదేళ్లు ఉన్నావే... ఏనా డైనా మా జిల్లాకు ఫలా నా అభివృద్ధి పనులు కావాలని మీ నాయ కుడు జగన్ రెడ్డిని అడి గిన దాఖలా లు ఉన్నాయా? మీరా అభివృ ద్ధి గురించి మాట్లా డేది. అని నిలదీశారు ప్రజలు ఇచ్చిన తీర్పును కూడా అపహా స్యం చేస్తున్నది మీరు కాదా! మీకు 11 మంది ఎమ్మెల్యేలనూ గెలి పిస్తే... అసెంబ్లీకి వెళ్లకుండా విమర్శలు చేయడమా? ఆ 11 నియోజకవర్గాల ప్రజలను మీరు అగౌరపరి చినట్లు అవును కాదు ఆత్మ పరిశీలన చేసుకో వాలన్నారు ఐదు నెలల మా ప్రభుత్వ పాలనలో.. ఇప్పటికే మూడు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వా నికి దక్కుతుంది. కర్నూలు నుండి లోకాయుక్త, మానవ హక్కుల కమిషన్ లు తరలిపోతు న్నాయని గగ్గోలు పెడుతున్నారు. ఇవి ఎక్కడికి పోవని గుర్తు పెట్టుకోండి. మొన్ననే అనంత ్పురము జిల్లా ఇంచార్జ మంత్రి శ్రీ టిజి భరత్ గారు కూడా పేర్కొన్నారు. అలాగే కర్నూలుకు హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.ముఖ్యంగా రాయ లసీమకు సాగు, తాగు నీరందించెందుకు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు కృత నిశ్చయంతో ఉన్నారన్నారు 5 నెలల్లోనే హంద్రీనీవాకు, రాయల సీమకు సా గు, తాగు నీరదించేలా చూస్తున్నారని, ఇందుకు రూ.2,500 కోట్లు కేటా యించి తాగు, సాగునీరందించే ప్రయత్నం చేస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు. గత ఐదేళ్లలో జగన్ రెడ్డి హంద్రీనీవాకు పెద్ద ఖర్చే పెట్టలేదు. 201924 పాలనాకాలంలో 12 లక్షల కోట్ల బడ్జెట్ పెడితే.. రాయలసీమ ప్రాజెక్టలకు రూ.2 వేల కోట్లు కూడా కేటాయించకపోవడం దారుణమని తెలిపారు.

# కురబల కు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన ఘనత సీఎం చంద్రబాబు దే

## ..డాక్టర్ పి ఎం లక్ష్మీ ప్రసాద్

అనంతపురం అర్బన్ నవంబర్ 18, ప్రభాతవార్త

భక్త కనకదాస రాష్ట్ర సాయి జయంతి ఉత్స వాలు అనంతపురం నగరంలో సోమవారం ఘనంగా నిర్వహించడం పట్ల డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పిఎం లక్ష్మి ప్రసాద్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లక్ష్మి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో కురబల కు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కే దక్కుతుందన్నారు. ముఖ్యంగా ఉమ్మడి అనంత పురం జిల్లాలో పెనుకొండ నుంచి మొదటిసారి ప్రాతినిధ్యం వహించిన సవితమ్మ కు మంత్రి పదవి కేటాయించడం, హిందూపురం పార్లమెంటు సభ్యు డు గా పార్థసారధి కి ఆకాశం కల్పించారని గుర్తు చేశారు.

శ్రీ కనకదాసు 1509 సంవత్స రంలో జన్మించారని సామాన్యులు కూడా అర్థమయ్యేలా ఆయన రచనలు చేశారని కృష్ణ భక్తుడిగా తన జీవితాన్ని దైవత్వానికి అంకితం చేశారని కొనియాడారు. అలాంటి మహానుభావుడు జయంతి ఉత్స వాలు అనంతపురం జిల్లాలో రాష్ట్ర స్థాయి ఉత్స వాలు గా జరపడానికి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు.

# భక్తులతో పోటెత్తిన ఆలూరుకోన



శ్రీరంగనాథస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం

తాడిపత్రిరూరల్, నవంబర్ 18 ప్రభాతవార్త

మండలంలోని ఆలూరుకోన భక్తులతో పోటెత్తింది. కార్తీకమాసం మూడవ సోమవారం పురస్కరించుకుని ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామికి అర్చకులు అభిషేకాలు, అర్చనలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామిని వివిధ రకాల పుష్పాలు, తులసి దళాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా కోనలో వెలసిన శ్రీఆంజనేయస్వామి, శ్రీషిరిడిసాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. పెద్దఎత్తున భక్తులు కోనకు తరలివచ్చి శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు భక్తులు తలనీనాలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు జలపాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు ఆలయం ఆవరణలో కార్తీకదీపాలు వెలిగించారు. అనంతరం భక్తులకు ఆలయం ఆవరణలో అన్నదాన కార్యక్రమన్ని ఏర్పాటు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో వుంచుకుని ఏర్పాట్లను ఆలయ ఇఒ రామాంజినేయులు, సిబ్బంది ఆదినారాయణరెడ్డి, కాశీ పర్యవేక్షించారు. భక్తుల రద్దీతో ఆలూరుకోన పరిసర ప్రాంతాలు సందడిగా మారాయి.

# ఆ ఐదు గ్రామాలకు సాగునీరివ్వండి

## - అనంతపురం జిల్లా కలెక్టర్‌కు పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి

## - పులివెందుల బ్రాంచి కెనాల్‌కు నీరు రావడం లేదు - ఐదు గ్రామాల్లో తీవ్ర తాగు, సాగునీటి ఎద్దడి ఉందన్న శ్రీరామ్ - సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్



కలెక్టర్‌తో మాట్లాడుతున్న పరిటాల శ్రీరామ్, తదితరులు

ధర్మవరం, నవంబర్ 18 ప్రభాతవార్త

.పులివెందుల బ్రాంచి కెనాల్‌కు నీరు విడుదల చేయకపోవడం వలన ఐదు గ్రామాల ప్రజలు, రైతులు తీవ్రమైన తాగు, సాగు నీటి సమస్యను ఎదుర్కొంటున్నారని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. ఇదే అంశంపై అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. సోమవారం పరిటాల శ్రీరామ్ తాడిమర్రి మండలం కురుకుంట్ల గ్రామస్తులతో కలిసి కలెక్టరేట్‌కు వెళ్లారు. అక్కడ కలెక్టర్‌ని కలిసి నీటి సమస్య గురించి వివరించారు. హెచ్ఎల్‌సి కాలువకు అనుబంధంగా ఉన్న పులివెందుల బ్రాంచ్ కెనాల్‌కు గత కొన్ని సంవత్సరాలుగా నీరు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎంపిఆర్ డ్యాం సౌత్ కెనాల్ మీదుగా ఉన్న తుంపెర డీప్‌కట్ సమీపంలో పులివెందుల బ్రాంచ్ కెనాల్‌కు ఆఫ్‌టెక్ పాయింట్ ఉందన్నారు.

డీప్‌కట్‌లో 6 కి.మీ నడిచిన తర్వాత కాలు వ నదిలో కలుస్తుందన్నారు. చివరకు పులివెందుల బ్రాంచ్ కెనాల్ కింద ఆయకట్టు వలన ప్రయోజనం ఉంటుందని, పిబిసికి నీరు అందినప్పుడల్లా డీప్‌కట్ ప్రాంత రైతులు బోరుబావుల సాయంతో ఆయకట్టును సాగు చేస్తున్నారన్నారు. కానీ గండికోట–చిత్రావతి లిఫ్ట్ స్కీమ్ ప్రారంభించిన తర్వాత 2018 నుంచి హెచ్ఎల్‌సి సిస్టమ్ నుండి పిబిసికి నీటిని పూర్తి సామర్థ్యంతో విడుదల చేయడం లేదన్నారు. ఐడిసి స్కీమ్‌లకు మాత్రమే మైనర్ డిశ్చార్జెస్‌తో నీటిని విడుదలచేస్తున్నారని, దీని వలన రైతులకు సరిప డా నీరు అందక ఇబ్బందులు పడు తున్నా రనారు. తాడిమర్రి మండలం రామాపురం, కునుకుం ట్ల, చిల కొండయ్యపల్లి, నార్పల మండలం గూగూడు, ముచ్చుకుంటపల్లి గ్రామస్తులు నీటి ఎద్దడిని ఎదుర్కొ ంటున్నారన్నారు. రైతుల అవసరాలను తీర్చడానికి ఎర్త్ స్రైల్ పిబిసి కెనాల్ నుంచి తగినంత ఎక్కువ నీటిని కేటాయించాలని శ్రీరామ్ కలెక్టర్‌ను కోరారు. దీనిపై కలెక్టర్ వినోద్ కుమార్ సానుకూలంగా స్పందించారు. ప్రస్తుతం అక్కడున్న పరిస్థి తులపై ఇరిగేషన్ అధికారుల ద్వారా సమాచారం తీసుకుంటామన్నారు .ఉనత సాయిలో చర్చించిన తర్వాత ఈ ఐదు గ్రామాలకు నీరందే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు.

# వినతులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ చేతన్

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 195 వినతులు

పుట్టపర్తి, నవంబర్ 18 (ప్రభాతవార్త):

జిల్లా కలెక్టర్ చేతన్ అధ్యక్షతన పుట్టపర్తి కలెక్టరేట్లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 195 అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్‌ఓ విజయ సారధి, పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, డిఆర్డిఏ పిడి నరసయ్య, హౌసింగ్ పీడీ వెంకటనారాయణ, డిపిఓ సమిత, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారుల సమస్యలకు సకాలంలో పరిష్కార మార్గం చూపాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రతి అర్జీని పరిశీలించి రీ ఓపెన్ కాకుండా పరిష్కరి ంచాలన్నారు. స్వచ్ఛభారత్ పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా కనకదాసు 537వ జయంతోత్సవం.

## కురుబల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం. ఎమ్మెల్యే అలిమినేని



: కనకతీసు జయంతిలో పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 18 ప్రభాతవార్త:

కురుబలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయం కోసం టిడిపి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముందడుగు వేస్తున్నారని కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వం కురుబల ఆరాధ్య దైవం అయిన భక్త కనకదాసు జయంతోత్స వాలను రాష్ట్ర పండుగగా అనంతపురంజిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న వేడుకలను బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికే.పార్థసారథి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతతో కలిసి ముఖ్యఅతిథిగా కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు పాల్గొన్నారు.

భక్త కనకదాసు చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ తన స్వరతత్వాలతో బోధనలు చేసి అందరూ సమానమే అని చాటి చెప్పిన భక్త కనకదాసు అడుగుజాడల్లో నడవాలని కోరారు. రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా కురుబలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అన్ని రంగాల్లో కూడా అభివృద్ధి చేయాలని కృసి చేసిన్నారని, ఇప్పటికి రాజకీయంగా కూడా మన ఉమ్మడి జిల్లాలో బీకే పార్థసారథిని పార్లమెంట్ సభ్యులుగా, సవితమ్మని ఎమ్మెల్యేగా మంత్రిగా కూడా అవకాశం ఇచ్చి కురుబలకు పెద్ద పీట వేశారని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని అవకాశాలు తెలుగుదేశం పార్టీ ద్వారా వస్తాయని అన్నారు.

# శివనామస్మరణతో పోటెత్తిన ఆలయాలు



శ్రీబుగ్గరామలింగేశ్వరున్ని అలంకరించిన దృశ్యం



శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అలంకరించిన దృశ్యం

తాడిపత్రిటౌన్, నవంబర్ 18 ప్రభాతవార్త

పట్టణంలోని శివాలయాలు శివనామస్మరణతో పోటెత్తాయి. కార్తీకమాసం మూడవ సోమవారం పురస్కరించుకుని పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయానికి పెద్దఎత్తున భక్తులు చేరుకుని స్వామివారు, అమ్మవారిని దర్శించుకున్నారు. ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు పరమేశ్వరునికి పంచామృతాభిషేకాలు నిర్వహించి స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక ంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అర్చకులు చంద్రశేఖర్‌శర్మ, నందుస్వామి, రామకృష్ణశర్మలు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయం ఆవరణలో అర్చకులు నందుస్వామి పలువురు భక్తులచేత శ్రీకేదారనోములను భక్తిశ్రద్ధలతో చేయించారు. ఆలయం మహాద్వారం వద్ద భక్తులు దీపాలు వెలిగించారు. భక్తుల రద్దీని దృష్టిలో వుంచుకుని ఆలయ ఇఒ రామాంజినేయులు, కమిటీ సభ్యులు చందు, చంద్రశేఖర్, తదితరులు ప్రత్యేక ఏర్పాట్లు గావించారు. హాజరైన భక్తులకు జె.సి ఫ్యామిలీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్తీకమాసాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయం వద్ద పట్టణ సిఐ సాయిప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# లక్షలాది రూపాయలు వెచ్చించిన వాహనాలు తుప్పు పడుతున్నాయి

## - వాటిని మరమ్మత్తులు చేయించి వినియోగంలోకి తీసుకోవాలి

## - కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దాదాగాంధీ



కమిషనర్‌కు వినతిపత్రం అంజదేస్తున్న దాదాగాంధీ

అనంతపురం, నవంబర్ 18 ప్రభాతవార్త బ్యూరో

నగర పాలక సంస్థ కార్యాలయ పరిధిలో లక్షలాదిరూపాయలు వెచ్చించిన విలువైన వాహనాలు తుప్పు పడుతున్నాయని వాటిని వెంటనే వినియోగంలోకి తీసుకుని రావాలని కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జ్ దాదాగాంధీ కోరారు. ఈ సందర్భంగా సోమవారం కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన తెలియజేస్తూ.. స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా ఏర్పాటు చేసిన నాలుగు వాహనాలు, ఇదే విధంగా పెద్ద వాహనం, అంబులెన్స్ ఇవన్నీ పనికి వస్తాయో రావా అన్నది తేల్చి సంవత్స రాల తరబడి పెట్టకుండా వాటిని చక్కదిద్దాల్సి న అవసరం ఉంది. నగరపాలక సంస్థ కార్యాలయంలోకి వెరైనా విధేశీయులు, కొత్త వ్యక్తులు వస్తే మంచి ఆహ్లాదకర వాతావరణం ఉండాలి, కార్యాలయం చుట్టూ పాడుపడిన వాహనాలు, ఇష్టానుసారంగా వైరింగ్ పైపులు పడి వేయడం వల్ల అపరిశుభ్రత కొత్తుకొచ్చినట్లు కనిపిస్తోంది. కావున ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

**విగ్రహాల ఏర్పాటులో సాంప్రదాయాన్ని పాటించండి :**

విగ్రహాల ఏర్పాటు విషయంలో సాంప్రదాయాన్ని పాటించాల్సి న అవసరం ఉందని, గతంలో ఎవరైతే విగ్రహాన్ని ప్రారంభించారో ఆ కమిటీలను గౌరవించాలని, వారి పేరుతో శిలాఫలకాలను ఏర్పాటు చేసి విగ్రహాలను గతంలో ఎక్కడైతే ఏర్పాటు చేశారో అక్కడే మరల ఏర్పాటు చేయడం సబబన్నారు. కాబట్టి సాంప్రదాయ గౌరవాలను పాటించాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దాదా గాంధీవిజ్ఞప్తి చేశారు.